18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు | తిరుపతి

సోమవారం | 26 ఆగస్టు 2024 | పేజీలు 9


## త్వరలో ఇంటిగ్రేటెడ్ బస్సు టెర్మినల్‌కు శంఖుస్థాపన : ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన మేరకు ఇంటిగ్రేటెడ్ బస్సు టెర్మినల్‌కు త్వరలో శంఖుస్థాపన చేస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. 2014-19 చంద్రబాబునాయుడు పాలనలో పురాతనమైన సెంట్రల్ బస్టాండ్ స్థానంలో ఇంటిగ్రేటెడ్ బస్సు టెర్మినల్ నిర్మించాలని నిర్ణయించారన్నారు. కానీ గత వైసిపి ప్రభుత్వంలో బస్టాండ్ నిర్మాణాన్ని పట్టించుకోకపోవడంతో బస్టాండ్ నిర్మాణం జాప్యమైందన్నారు. ఎన్‌హెచ్‌ఎల్‌ఎంఎల్ సిఈఓ ప్రకాష్ గౌర్, ప్రాజెక్ట్ డైరక్టర్ పూజా మిశ్రాలను ఆదివారం ఆర్టీసి గెస్ట్ హౌస్‌లో ఎమ్మెల్యే ప్రత్యేకంగా భేటి అయ్యారు. ఇంటిగ్రేటెడ్ బస్సు టెర్మినల్ డిజైన్స్‌పై త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు సిఈఓ ప్రకాష్ గౌర్ ఎమ్మెల్యేకు వివరించారు. డిజైన్స్ ఆమోదించిన వెంటనే టెండర్ల ప్రక్రియ ప్రారంభిస్తామని సిఈఓ తెలిపారు. నవంబర్ లోపు టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి మార్చిలో నూతన బస్టాండ్ పనులకు శ్రీకారం చుట్టుతామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. చంద్రబాబు నాయుడు ముఖ్యంమత్రిగా తిరిగి రావడంతో తిరుపతివాసుల చిరకాల వాంఛ నెరవెరనుందన్నారు. ఆధునాతన సౌకర్యాలతో నూతన బస్టాండ్ రూపుదిద్దుకుంటుందని ఆయన తెలిపారు. ఈ భేటిలో జిల్లా ప్రజా రవాణా అధికారి చెంగల్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



## ఆస్టర్ నారాయణద్రిలో
## రోబోటిక్ అండ్ రివిజన్ టి.కే.ఆర్ సేవలు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్లో మొట్టమొదటిసారి రోబోటిక్ నీ రీప్లేస్మెంట్ ఆపరేషన్లు నిర్వహించినట్లు ఆ ఆసుపత్రి ఎండి డాక్టర్ సునంద కుమార్ రెడ్డి తెలిపారు. స్థానిక రేణిగుంట రోడ్డులోని ఆస్టర్ నారాయణాద్రి ఆసుపత్రులు ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆస్టర్ బెంగళూరు వారి సౌజన్యంతో పేషెంట్లను ఫూల్ అప్ చేసి ఆదివారం రోబో సహాయంతో ముగ్గురికి కీళ్ల మార్పిడి ఆపరేషన్లు చేశామన్నారు. ఇదే కాకుండా ఎవరికైనా ఇంతకు ముందు టి.కే.ఆర్ ఆపరేషన్ జరిగి చీము పట్టి కానీ, పరికరాలు వదులు అయ్యి కానీ, ఆపరేషన్ విఫలమైన వాళ్లకు కూడా రివిజన్ టి.కే.ఆర్ ఆపరేషన్లు తిరుపతి ఆస్టర్‌నారాయణద్రి హాస్పిటల్‌లో చేస్తున్నామని, ఇటువంటి సమస్యలతో బాధపడే వారు ఆస్టర్ నారాయణద్రి హాస్పిటల్ సేవలు ఉపయోగించుకోవచ్చని తెలిపారు. రాయలసీమ ప్రజలకు వివరించారు. మీకు మెరుగైన నడకను అందించేందుకు మేము అన్నివిధాలుగా కృషి చేస్తామని డాక్టర్ సునంద కుమార్ రెడ్డి పేర్కొన్నారు. చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ ముని మాట్లాడుతూ మా డాక్టర్లు అన్ని సంక్లిష్టమైన, అరుదైన సర్జరీలను నిర్వహించటంలో నైపుణ్యం కలిగి ఉన్నారన్నారు. ఆస్టర్ నారాయణద్రి హాస్పిటల్‌లో మరెన్నో అడ్వాన్స్ టెక్నాలజీస్‌ను తీసుకొచ్చేదుంకు మేనేజ్మెంట్ ఎప్పుడు ముందుంటుంది అని తెలిపారు. మంచి ఫలితాల కోసం రోబోటిక్ కీళ్ల మార్పిడి, రివిజన్ టికేఆర్ సర్జరీలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రివైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మట్టిమాఫియా ఆగడాలను ఆపేదెవరు..?

- పట్టపగలే టిప్పర్, ట్రాక్టర్‌లతో రవాణా
- పట్టించుకోని అధికారులు
- రెచ్చిపోతున్న మట్టి మాఫియా
- ఓజిలి మండలంలో యథేచ్ఛగా దందా
- ప్రైవేట్ వెంచర్లకు విచ్చలవిడిగా తరలింపు
- రూ.కోట్లు గడిస్తున్న దళారులు
- కనుమరుగవుతున్న కొండలు, గుట్టలు



ఓజిలి మండలంలో మట్టి మాఫియా దందా జోరుగా సాగుతున్నది. రెవెన్యూ, అధికారుల చోద్యం చూస్తున్నారు మండల ప్రజల ఆవేదన చేస్తున్నారు. ఓజిలి మండలంలో మట్టి అక్రమ రవాణాకు అడ్డూ అదుపు లేకుండాపోయింది.

వివరాలు 2లో

## మా కుటుంబాలకు న్యాయం చేయండి

### టీటీడీ పరిపాలన భవనం వద్ద శ్రీవారి మెట్టు చిరు వ్యాపారుల పిల్లల మొర

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీవారి మెట్టు చిరు వ్యాపారులకు న్యాయం చేయమని కోరుతూ, వారి పిల్లలు ఆదివారం నిరసన దీక్షలో పాల్గొన్నారు. టీటీడీ ఈఓ అంకుల్ మాకు న్యాయం చేయండి, మా అమ్మ నాన్నలను ఆదుకోండి.. శ్రీవారి మెట్టుపై వ్యాపారాలను కొనసాగించండి.. మా స్కూలు ఫీజులకు సహకరించండి.. అంటూ టీటీడీ పరిపాలనా భవనం ఎదురుగా ఉన్న శిబిరంలో

మిగతా 2లో






## 120 మంది ఉద్యోగులకు నోటీసులు జారీ

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం రేస్కో పరిధిలో గడిచిన ఐదేళ్ళ కాలంలో జరిగిన నియామకాలకు సంబంధించి సుమారు 120 మందికి ఉద్యోగులకు నోటీసులు జారీ చేశారు. గతంలో టీడీపీ ప్రభుత్వములో ఇద్దరు మందికి, కాంగ్రెస్ హయాంలో 15 మంది గాను ఉద్యోగాలు ఉద్యోగాలు పొందారు. ఎలక్షన్ ముందు రెస్కో ఛైర్మెన్ ఉద్యోగస్తుల అందర్నీ పర్మనెంట్ చేశారు. టీడీపీ ప్రభుత్వంలో ఉద్యోగం పొందిన మరియు కాంగ్రెస్ ఉద్యోగం పొందిన ఉద్యోగులు కూడా నోటీసులు జారీ చేశారు. గత ప్రభుత్వం వైసీపీ హయంలో రేస్కో పరిధిలో జరిగిన ఉద్యోగ నియామకాలపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. దీంతో నియామకం పొందిన వారికి ఫోల్ టెస్టింగ్ పరీక్ష విద్యుత్ శాఖ అర్హత పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్ష అర్హత సాధించలేకపోయారు కొంతమంది ఉద్యోగస్తులు. విద్యుత్ శాఖ సుమారు 120 మంది నోటీసులు జారీ చేసి ఉద్యోగస్తులు 15 రోజులు లోపు సమాధానమివ్వాలని పేర్కొంది.




## అమెరికాలో జరిగిన కాల్పుల్లో సురేష్ బాబు మృతి

**నాయుడుపేట రూరల్, మేజర్‌న్యూస్:**



నాయుడుపేట మండలం మేనకూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మాజీ ఎంపిటీసీ పేరంశెట్టి రామయ్య సోదరుడు పేరంశెట్టి డాక్టర్ సురేష్ బాబు అమెరికాలో స్థిరపడ్డారు, శుక్రవారం అమెరికాలో జరిగిన కాల్పుల్లో ఆయన మృతి చెందినట్లు సమాచారం, సురేష్ బాబు మృతి చెందిన దగ్గర తన కుటుంబ సభ్యులు ఉన్నారు. తిరుపతి ఎస్వీ మెడికల్ కాలేజీలో చదివిన డాక్టర్ సురేష్ బాబు అమెరికాలో తస్లులను ప్రాంతంలో డాక్టర్‌గా గుర్తింపు ఉంది. అమెరికాలో ఎన్నో హాస్పిటల్ నిర్మించి సేవలు అందిస్తున్నారు.

## మా పిల్లలను కలిసేందుకు మరో ఆదివారం అవకాశం కల్పించండి

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరు రూరల్ పరిధిలోని గోపాలకృష్ణ పురం వద్ద గల గురుకుల పాఠశాల నందు, ప్రతి నెల రెండవ ఆదివారం మాత్రమే తల్లిదండ్రులు పిల్లల్ని కలిసేందుకు ప్రభుత్వ నియమ నిబంధన లు మేరకు అనుమతి గలదని ప్రిన్సిపల్ చంద్రకళ పేర్కొన్నారు. తల్లిదండ్రులు ప్రతి ఆదివారం రావడంతో పాఠశాల వద్ద పారిశుద్ధ్య లోపం, ఉద్రిక్త వాతావరణం ఏర్పడుతుందన్నారు. మూడవ ఆదివారం పిల్లలు తల్లిదండ్రులు అధిక సంఖ్యతో రావడంతో ప్రిన్సిపాల్ అనుమతి నిరాకరించారు. గురుకుల పాఠశాల నందు చదువుతున్న పిల్లల తల్లిదండ్రులు మరో ఆదివారం అవకాశం కల్పించాలని ప్రిన్సిపాల్ తెలియజేశారు. ప్రిన్సిపాల్ సానుకూలంగా స్పందించి పై అధికారులకు అధికారుల దృష్టికి తీసుకెళ్లి అవకాశం ఉంటే మరో ఆదివారం పిల్లలను కలిసేందుకు అనుమతి మంజూరు చేస్తామని తెలియజేశారు.




## హామీలు నెరవేర్చడంలో జనసేనాని సక్సెస్

**తిరుపతి, రెవెన్యూ, మేజర్‌న్యూస్:** డిప్యూటీ సీఎంలి పంచాయతీరాజ్, అటవీ శాఖల మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు మాసాలలోనే హామీలను నెరవేర్చడంలో ముందున్నారని చంద్రగిరి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ దేవర మనోహర్ కొనియాడారు. తిరుపతి ప్రెస్క్లబ్లో ఆదివారం మీడియా ముందు జనసేన పార్టీ నాయకులు హరికృష్ణ, మురళి రెడ్డి, సాయి, హరి, వీరమహిళ విజయనిర్మల తదితరులతో కలిసి మనోహర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన.. గ్రామ సభలను తమ జనసేనాని పిలుపుమేరకు జరపడంతో ఈ సభలకు ప్రశంసల వర్షం కురిసిందన్నారు. గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం పవన్‌తో సాధ్యమైందన్నారు. వైసీపీ పాలనలో పంచాయతీరాజ్, సర్పంచుల తదితర సంఘాలు సర్వనాశనం అయ్యాయన్నారు. తమ రూరల్ ప్రాంతం నుంచి 20మంది ఎంపీటీసీలు, 20 మంది సర్పంచులు తమ జనసేనలోకి రానున్నారని తెలియజేశారు. రానున్న సెప్టెంబర్ 2వ తేదీ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటే లిక్టీన్ గ్రీన్‌లి కార్యక్రమాన్ని చేపడతామన్నారు. గ్రామసభలలో పాల్గొని సక్సెస్ చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



# మట్టి మాఫియా ఆగడాలను ఆపేదెవరు..?

**ఓజిలి, మేజర్‌న్యూస్:** ఓజిలి మండలంలోని రెవెన్యూ అధికారులు నిద్రావస్తులో ఉన్నారా అంటే అది నిజమే అని చెప్పాలి. ఎందుకంటే చెరువులలో అక్రమంగా గ్రావెల్, మట్టి జెసిబిలతో తవ్వినా పట్టించు కోవడం లేదన్న వాదన వినిపిస్తోంది. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించా ల్సిన రెవెన్యూ అధికారులు గ్రామాల్లో ఏది జరిగిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తే ఎలా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. చెరువులో గ్రావెల్ తవ్వాలంటే ప్రభుత్వ అనుమతులు ఉండాలి. కానీ ఎటువంటి అనుమ తులు లేకుండానే ఇష్టానుసారంగా జెసిబి పెట్టి తవ్వి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ అక్రమార్కులతో రెవెన్యూ సిబ్బంది చేతులు కలిపి ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారని పలువురు ఆరోపిస్తు న్నారు. ఓజిలి మండలానికి చెందిన కొందరు అధికార పార్టీ నాయ కులు నిబంధనలకు విరుద్ధంగా మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. మట్టి తరలింపునకు అనుమతులు తీసుకోకపోయినప్పటికీ, తాము అధికార పార్టీ నాయకులు అనే ధీమాతో రేయింబవళ్లు ఎక్స్‌కవేటర్‌తో భారీ టిప్పర్లు, ట్రాక్టర్లలో మట్టిని తరలిస్తున్నారు. ఇదేమి దందా అని ఎవరైనా స్థానికులు అడ్డుకుంటే వారి పట్ల దురుసుగా మాట్లాడుతు న్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. మట్టి అక్రమ దందా కోసం ప్రత్యే కంగా ఎక్స్‌కవేటర్లు, భారీ టిప్పర్లు, ట్రాక్టర్లను కొనుగోలు చేసుకుని మరీ వ్యాపారం చేస్తున్నారు. కొండలు, గుట్టల నుంచి తవ్విన మట్టిని తమకు అనువైన ప్రైవేట్ వెంచర్లకు తరలించి లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. ఒక్కో టిప్పర్‌కు రూ.20వేల నుంచి రూ.30 వేల వరకు, ఒక్కో ట్రాక్టర్‌కు రూ.1500వేల నుంచి రూ.2 వేల వరకు తీసుకుంటున్నారు. మట్టిని అక్రమంగా తరలిస్తున్నారం టూ స్థానికులు రెవెన్యూ, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించు కోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.

**ప్రభుత్వ ఆదాయాన్ని మింగేస్తున్నారు...** ప్రభుత్వ భూముల్లో, మైనింగ్ క్వారీలలో మట్టి మాఫియా దర్జాగా ఎర్రమట్టిని తరలిస్తూ,కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని, ప్రభుత్వ భూముల్లో మట్టి తీయడానికి తరలించడానికి రెవెన్యూ శాఖ పరమైన అనుమతుల తో పాటు ఓజిలి మండలం లోని గ్రామం చుట్టుపక్కల మైనింగ్ జరుగుతుంది కాబట్టి ఆ ప్రాంతంలో మట్టిని తరలించాలన్నా మైనింగ్ కార్పొరేషన్ ద్వారా అనుమతులు తీసుకోవాలి. అదేవిధంగా ఏ గ్రామ పంచాయతీ పరిధిలో ఉంటుందో ఆ గ్రామ పంచాయతీ అనుమతులు తీసుకొని మట్టితరలించాల్సి ఉంటుంది. గ్రామపంచా యతీకి కూడా కొంత రాయల్టీ రూపంలో చెల్లించుకోవాలి. అదేవిధం గా రెవెన్యూ యంత్రాంగానికి కొంత రాయల్టీ రూపంలో చెల్లిస్తేనే మట్టి తరలింపుకు అనుమతులు ఇస్తారు. ఇవేమీ లేకుండా ప్రభుత్వా నికి కోట్ల రూపాయల ఆదాయాన్ని గండికొడుతూ కొందరు అక్ర మార్కులు మట్టి దందాను కొనసాగిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఈ రకంగా మాఫియా రెచ్చిపోవడంతో వారికి అడ్డు చెప్పడానికి గ్రామ ప్రజలు సైతం భయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు మట్టి మాఫియా పై చర్యలు తీసుకొని తమ గ్రామ సహజ సంపద అయిన మట్టిని తరలించకుండా చూడాలని వేడుకుంటున్నారు.

## వైభవంగా ముగిసిన కానగలమ్మ తిరునాళ్లు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచా యతీ బోడి బాపనగుంట సమీపంలో వెలసిన కానగలమ్మ ఆల యంలో తిరునాళ్లు సందర్భంగా ఉదయం ఆలయంలో అభి షేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు, మధ్యాహ్నం మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి నైవేద్య సమర్పించారు. ఆలయం వద్ద కావమ్మ కథ నిర్వహించారు. రాత్రి అమ్మవారిని పుర వీధుల్లో ఊరేగించారు. కర్పూర హారతి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తూర్పు వీధి పడమటి వీధి యాదవ కులస్తులు పాల్గొన్నారు.



## మా కుటుంబాలకు న్యాయం చేయండి

(మొదటిపేజీ తరువాయి)

చిన్నారుల నినాదాల హోరు చేశారు. గత ఐదు రోజులుగా శ్రీవారి మెట్టు చిరు వ్యాపారులు తమకు న్యాయం చేయాలని, శ్రీవారి మెట్టు నడక మార్గంలో చిరు వ్యాపారులకు సహకరించాలని కోరుతూ టీటీడీ పరిపాలనా భవనం ఎదుట నిరసన దీక్షను కొనసాగిస్తున్నారు. ఆదివారం నాడు ఉదయం వినూత్నంగా శ్రీవారి మెట్టు చిరు వ్యాపారుల పిల్లలతో నిరసన దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా పిల్లలు ప్లకార్డులు చేతిలో పట్టుకొని నినాదాలు చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ శ్రీవారి మెట్టు చిరు వ్యాపారుల సమస్య న్యాయమైనదని, పరిష్కారానికి టిటిడి యాజమాన్యం సహకరించాలని కోరారు. గతంలో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్న శ్రీవారి మెట్టు వ్యాపారులు పలు దాడులకు గురయ్యారని, 20 ఏళ్లకు పైగా వ్యాపారాలు చేసుకుంటున్న వారికి అవసరమైన హాకర్ లైసెన్సులు ఇవ్వలేదని, టీటీడీ యాజమాన్యం సానుకూలంగా స్పందించి వారికి న్యాయం చేయాలని, 31 కుటుంబాలు నిరవధిక నిరసన దీక్షలో పాల్గొంటున్న నేపథ్యంలో వారికి అన్యాయం చేయవద్దని, దళారులకు అవకాశం ఇవ్వవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్.జయచంద్ర, గండికోట నాగ వెంకటేష్, గంగులప్ప, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి, శ్రీవారి మెట్టు యూనియన్ నాయకులు చిట్టిబాబు, మధు, యుగంధర్, రామ్మూర్తి, నరసింహ, చిరంజీవి, గిరి, జయ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మరపురాని మనిషి.. శాంతారామ్ జె పవార్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలో మరపురాని మనిషి శాంతారామ్ జె.పవార్ అని పలువురు అన్నారు. ఆదివారం 71వ జయంతిని ద స్కూల్ ఆవరణలో ఆయన కుమార్తె అర్చన డాక్టర్ అర్చన సోదరులు జనార్ధన్ రావు పవార్ సారథ్యంలో ఉత్సవాలను నిర్వహించారు ఈ సందర్భంగా ద స్కూల్ ఆవరణలో ఉన్న ఆయన శిలావిగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా విచ్చేసిన పలువురు వక్తలు మాట్లాడుతూ సమాజంలో శ్రీకాళహస్తిలో అందరి హృదయాల్లో శాశ్వత స్థానం సాధించిన మిత్రులు శాంతారామ్ జె.పవార్ ఒక్కరే అన్నారు. అలాంటి నాయకుడు ఇక లేదు రారని అన్నారు ఆయన జనంతో మమేకమైన తీరు ఎన్నటికీ మరువరానిది అన్నారు. రాజకీయంగా ఆధ్యాత్మికంగా కుల మతాలకు అతీతంగా రాణించిన ఆయన విద్యాపరంగా సేవలందించడం అభినందనీయమని నేడు మన మధ్య లేకపోయినా ఆయన జ్ఞాపకాలు, స్నేహ భావం విడదీయరానిది అన్నారు. కార్యక్రమంలో ద స్కూల్ కరస్పాండెంట్ జనార్దన్ రావు వి.పవార్, హెచ్ఎం పి.విశాల, పట్టణ ప్రముఖులు గాజుల సత్యనారాయణ, టౌన్ బ్యాంకు చైర్మన్ శెట్టిపల్లి సురేష్, శెట్టిపల్లి సుబ్రహ్మణ్యం, ఆవుల జయరాం, రాము, ప్రతాప్ రావు పవార్, పరమేశ్వరరావు పవార్ మధు, మాజీ కౌన్సిలర్ మహబూబ్ బాషా పలువురు సన్నిహితులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు గ్రామం వద్ద అశోక స్తూపం సెంటర్‌లో ఆదివారం జనసేన పార్టీ జెండాను ఆ పార్టీ జిల్లా నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ ఆవిష్కరించారు. అనంతరం వాకాడు గ్రామంలోని షాదీ మంజిల్‌లో జనసేన పార్టీ కార్యకర్తలు అభిమానులు రక్తదాన శిబిరం నిర్వహించారు. స్థానిక టిడిపి నాయకులు నందగోపాలరెడ్డి, సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డిలను జనసేన పార్టీ నాయకులు సత్కరించారు. జనసేన జిల్లా సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున్ యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అస్తవ్యస్తంగా తయారు చేసిందన్నారు. బిజెపి అయినా, తెలుగుదేశం పార్టీ అయినా, జనసేన పార్టీ అయినా అందరం కలిసి సత్యమేవ జయతే అనే నినాదంతో ముందుకు వెళ్తామన్నారు. నెల్లూరు జనసేన అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి, నెల్లూరు జిల్లా జనసేన ప్రచార కమిటీ అధ్యక్షులు సురేష్, తీగల చంద్రశేఖర్, నయీమ్, అల్లం బాబు, జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## బీజేపీ సభ్యత్వ నమోదు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు, రూరల్ మండలాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పలమనేరు టౌన్ నందు నిర్వహించడం జరిగింది. పలమనేరు నియోజకవర్గం నందు ప్రతి బూత్‌లోను 200 సభ్యత్వాలు చేయాలని పార్టీ బలోపేతానికి ప్రతి భారతీయ జనతా పార్టీ కార్యకర్త కృషి చేయాలనితెలిపారు. ప్రపంచంలోనే అతి పెద్ద సభ్యత్వాలు పొందిన పార్టీగా బిజెపి మరో మారు నిలవాలని అసెంబ్లీ కన్వీనర్ విజయ్ కుమార్ తెలిపారు. అలాగే పెంగరగుంట పంచాయితీకి చెందిన శ్రీహరి, నాగేంద్ర పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ శరవణ కుమార్, జిల్లా కార్యదర్శి జి.ఆర్.ప్రభాకర్, రూరల్ మండల అధ్యక్షులు మొగిలేశ్వర్, నాయకులు శ్రీరా ములయ్య, వెంకటాద్రి, వార్డెన్ కృష్ణయ్య, దేవరాజు, గేట్ వంశీ, గిరి, గోవిందయ్య, మనోహర్ గుప్తా, రాజశేఖర్, శివశంకర్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## సీఐ, ఎస్ఐలకు సేవా కార్యకర్త సన్మానం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఇటీవల బాధ్యతలు చేపట్టిన పలమనేరు అర్బన్ సిఐ నరసింహరాజు, ఎస్సై స్వర్ణ తేజలను పలమనేరు సామాజిక సేవా కార్యకర్త మధుమోహన్ రావు వారిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి సన్మానించారు. ఇటీవల మధుమోహన్ రావుకు సేవా రత్న అవార్డు కూడా రావడంజరిగిందన్నారు.



## ఉచిత కంటి వైద్య పరీక్షలు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** లయన్స్ క్లబ్ సర్వీస్ సెంటర్‌లో జరిగిన పిఈఎస్ హాస్పిటల్, స్వాతంత్ర్య సమరయోధులు కే.రామ్మూర్తి వారి జ్ఞాపకార్థంగా జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరంలో షుగర్ వ్యాధిగ్రస్తులకు ప్రత్యేకంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరంవివిధ ప్రాంతాల నుండి కంటి పరీక్షలకు వచ్చినవారు 90మంది హాజరు కాగా ఇందులో ఆపరేషన్ కొరకు 43 మందిని ఎంపిక చేసినట్లుడాక్టర్లు తెలిపారు. వారందరినీ పిఈఎస్ హాస్పిటల్ తీసుకువెళ్లి ఆపరేషన్ చేయించి తిరిగి వారి ప్రాంతాలకు చేర్చడం జరుగుతుందని లయన్స్ క్లబ్ సర్వీస్ సెంటర్ ప్రెసిడెంట్ కెఆర్ జయశంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి, శ్రీపురం సీతారామయ్య, సర్వీస్ సెంటర్ సభ్యులు పాల్గొన్నారు.




## తులసమ్మ కర్మక్రియలలో గాలి మురళి నాయుడు

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం పూడి పంచాయితీ గ్రామం తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ చెరుకు చెత్తమ నాయుడు సతీమణి చెరుకు తులసమ్మ చనిపోయిన సందర్భంగా వారిద్దరూ భార్యాభర్తల అనుబంధాన్ని పద్యాల రూపంలో పాడుతూ ఆవేదన వ్యక్తపరిచారు. కన్నీటి భాష్పాలతో అది చూసిన బంధుమిత్రులు శ్రేయోభిలాషులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ కర్మక్రియలు కార్యక్రమానికి హాజరైన అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ సోదరుడు సిఎం సురేష్ మర్యాదాపూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, తొట్టంబేడు మండల పార్టీఅధ్యక్షులుగాలి మురళి నాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చింతపట్ల భాస్కర్ నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ చోడవరం చంద్రారెడ్డి. ఆర్ఆర్ సినిమా థియేటర్ అధినేత పేట బాలాజీ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మిన్నల రవి, బీసీ కార్యదర్శి మునిరాజ యాదవ్, వాణిజ్య విభాగం అధ్యక్షులు శేషమ నాయుడు, మణి నాయుడు, జలగం చక్రి, బాల మురళి తదితర నాయకులు పాల్గొన్నారు.



## బీజేపీ సభ్యత్వ నమోదు అవగాహన

### బీజేపీ నేత కోలా ఆనంద్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ జాతీయ, రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యదర్శి శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ సూచనల మేరకు శ్రీకాళహస్తి పట్టణం, శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాలకార్యవర్గ సమావేశాలను పట్టణ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. మొదటగా తొట్టంబేడు మండల అధ్యక్షులు ఏడం కృష్ణయ్య అధ్యక్షతన ఉదయం 9 గంటలకు తొట్టంబేడు మండల సమావేశం జరిగినది. ఈ సమావేశంనకు ముఖ్యఅతిథిగా కోలా ఆనంద్ పాల్గొని కార్యకర్తలకు దిశనిర్దేశం చేస్తూ పార్టీ సభ్యత్వ నమోదుపై మాట్లాడుతూ ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక్కసారి పార్టీ సాధారణ సభ్యత్వం నమోదు జరుగుతోందని, గతంలో నరేంద్ర మోడీ సారథ్యంలో భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అత్యధికంగా సభ్యత్వాలు నమోదు చేసిన పార్టీగా రికార్డు సృష్టించిందని ఇప్పుడు దానికిమించిన పార్టీ సభ్యత్వాలు నమోదు చేయాలని కార్యకర్తలకు కోలా ఆనంద్ పిలుపునిచ్చారు. తదనంతరం ఉదయం 11 గంటలకు శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్‌బాబు ఆధ్వర్యంలో పట్టణ కమిటీ సమావేశం జరిగినది. సాయంత్రం 4గంటలకు శ్రీకాళహస్తిరూరల్ మండల అధ్యక్షులు కునాటి నాగరాజు ఆధ్వర్యంలో రూరల్ మండల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ రెండు సమావేశాలకు అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి పట్టణ కమిటీ సభ్యులతో మాట్లాడుతూ గతంలో 2019న రాష్ట్రంలో 25000 సభ్యత్వాలు నమోదు చేసి, శ్రీకాళహస్తి నియోజకవర్గాని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొదటి స్థానాన్ని కోలా ఆనంద్ నేతృత్వంలో దక్కించుకోవడం జరిగిందని మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్య క్షులు కొండేటి గోపాల్, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు రమణ, సొట్ట సుకుమార్, మండల అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, వేదం కృష్ణయ్య, కునాటి నాగరాజు, జీవి అమర్నాథ్, రామ్ ఉమా సింగ్, లింగాబత్తిన గోపాల్, కన్నా వెంకటేశ్వర్లు, పుచ్చకాయలు రమేష్, కిరణ్ మణి, మండల ప్రధాన కార్యదర్శులు మద్దు వాసు యాదవ్, పుణ్యం ఢిల్లీ కుమార్, కందాటి మునిరాజ, కేతినేని బాలాజీ, చొక్కని రవిచంద్ర, సూర బిందు, వేముల తిరుపాల్ నాయుడు, పెద్దపాలెం రవి అచ్చారి, పెద్దదాసరి శివ రెడ్డి, నాగ శేషు, ముప్పాల కుమార్ నాయుడు, సింగమాల కుమార్, సుబ్రమణ్యం రాజు, ఇసుకగుంట గోపి తదితరులు పాల్గొన్నారు.




## ఎస్సీ, ఎస్టీలలో వర్గీకరణ చేయకుంటే ఉద్యమిస్తాం

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** కేంద్ర రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీలను ఏ బి సి డి కేటగిరీల వర్గీకరణ చేయాలని లేకుంటే ఉద్యమిస్తామని యానాది ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుమల శెట్టి శ్రీనివాసులు, యా నాది సంక్షేమ సంఘం-1 రాష్ట్ర అధ్యక్షులు కుదుముల రామచంద్రయ్య, యానాది 28 సంఘాల మహాకూటమి రాష్ట్ర అధ్యక్షులు బాపట్ల వెంకటపతి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. స్థానిక బాబు జగ్జీవన్ రాయ్ భవన్లో ఆదివారం యానాది సంక్షేమ సంఘాలు, మహా కూటమి ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో రౌండ్టేబుల్ సమావేశం జరిగింది. తిరుమల శెట్టి శ్రీనివాసులు, కుదుముల రామచంద్రయ్య, బాపట్ల వెంకటపతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీల వర్గీకరణకు శ్రీకారం చుట్టడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అయితే ఏబిసిడి కేటగిరీలో ఎస్సీ, ఎస్టీలను వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున యానాది సంఘాలు ఉద్యమిస్తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యానాది సంక్షేమసంఘం-2 కెసిపెంచలయ్య, యానాదిగెజిట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పులి చెంచయ్య, యానాదుల సంఘం రాష్ట్ర మహిళ గౌరవ అధ్యక్షురాలు సరస్వతి, యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇరు వరం చిరంజీవి, గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బివిఎల్ శేఖర్, యానాది సంగాల మహాకూటమి రాష్ట్ర మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ నూతలపాటి జయలక్ష్మి, పలు యానాదుల గిరిజన సంఘాల నేతలు గిరిజన కుటుంబాలు పాల్గొన్నారు.






## యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భ వించి 50 సంవత్సరా లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ సంవత్సరం డిసెంబరు 14వ తేదీ నుండి 17 వరకు కాకినాడలో జరుగబోవు యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎస్.నాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని కైకాల వారి సత్రంలో యుటిఎఫ్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. నాయుడు మాట్లాడుతూ ఎందరో నాయకుల త్యాగాల ఫలితంగా ఈరోజు ఉపాధ్యాయులు ఉన్నతమైన స్థానంలో ఉన్నారనీ వృత్తి పరంగా సర్వీస్ పరంగా అనేక సౌకర్యాలు పొందగలుగుతున్నారని అన్నారు. గత కాలపునాయకుల కృషి, త్యాగాలను గుర్తు చేసుకుంటూ భవిష్యత్ కార్యక్రమాలను రూపొందించుకోవడానికి ప్రతి కార్యకర్త స్వర్ణోత్సవ మహాసభల్లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నిన్న ఆమోదించిన యూనిఫైడ్ పెన్షన్ స్కీం ఉద్యోగ, ఉపాధ్యాయులకు అంత ఉపయోగకరమైనది కాదనీ, ఉద్యోగుల కాంట్రిబ్యూషన్‌తో పెన్షన్ ఇవ్వడాన్ని తాము కోరుకోవడం లేదని తెలిపారు. జిల్లా సహాధ్యక్షులు కెఎస్‌బి. సూర్యప్రకాష్, శేఖర్, నిర్మల, రాజేష్ బాబు, మోహన్ బాబు పాల్గొన్నారు.

## నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** రాళ్ళబూదుగూరులో ప్రత్యేక నేత్ర వైద్య శిబిరాన్ని ఆదివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుప్పం డెవలప్మెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మరమ్మత్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసమే రాళ్ళబూదుగూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక నేత్ర వైద్య శిబిరం నిర్వహించామన్నారు. రాష్ట్రంలోనే ఎక్కడ ఈ కార్యక్రమాన్ని నిర్వహించలేదని కేవలం కుప్పం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ తెలిపారు. ప్రత్యేక కంటి వైద్య శిబిరానికి వైద్య పరీక్షల కోసం వచ్చిన ప్రజలను పలకరిస్తూ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు మరిన్ని వైద్య సేవలకు సంబంధించిన వైద్య శిబిరాలను నిర్వహించి ప్రజలకు మెరుగైన ఆరోగ్య జీవితాన్ని గడపడానికి ఇలాంటి క్యాంపులు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. అనంతరం 39వ జాతీయ నేత్ర దాన పక్షోత్సవాల గోడ పత్రికను చూపుతూ, ఒకరి నేత్రదానం ఇద్దరి జీవితాలకు వెలుగు అని ప్రతిజ్ఞ చేయించి, నేత్రదానం చేయడం వలన మరొకరి కుటుంబంలో వెలుగులు నింపినట్టు అవుతుందని అందరూ నేత్రదానానికి పూనుకోవాలని కోరారు. హెల్త్ క్యాంప్ నందు 525 మందిని వైద్య పరీక్షలు నిర్వహించారు. అందులో కాట్రాక్ట్ ఆపరేషన్ కొరకు 91 మందిని ఎంపిక చేశారు. 352 మందికి మెరుగైన కంటి చూపు కొరకు కంటి అద్దాలను రాసి ఇచ్చారు. త్వరలో వారికి కంటి అద్దాలు అందిస్తామన్నారు. 82 మందికి కంటిచూపు బాగుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీఎంహెచ్వో ప్రభావతి, డిప్యూటీ డిఎంహెచ్వో శ్రీనివాస్,జిల్లా ఇమేజేషన్స్ ఆఫీసర్ హనుమంతరావు, తహసీల్దార్ శివయ్య, ఎంపీడీవో ఏపీఆర్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్ కౌలేష్, సీనియర్ డాక్టర్ శివకుమారి, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ యశ్వంత్, జిల్లా కంటి వెలుగు ఆఫీసర్ డాక్టర్ అర్పిత, కంటి వైద్య నిపుణులు, టిడిపి నేతలు ఆర్ఎస్.మని, బసవరాజు, వాజిద్, కుమార్, జయరాజు, మురళి, అప్పి, రమేష్, రామచంద్రప్ప నాయుడు, రాజప్ప, శ్రీనివాసులురెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ ప్రకాష్, సర్పంచ్ లక్ష్మి మురుగేష్, నడింపల్లి సర్పంచ్ బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి వనిత, వీఆర్ఓ రామిరెడ్డి, ఉపాధ్యాయులు రవి కుమార్, పంచాయతీల కార్యదర్శులు, వీఆర్వోలు, నాయకులు, వైద్య సిబ్బంది ఆశావర్కర్లు పాల్గొన్నారు.



# ఆసక్తికరంగా అంతరిక్ష విశేషాల చిత్ర ప్రదర్శన

**- భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు సాగిన ప్రదర్శన**
**- గూడూరులోని దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాల వేదికగా**
**ప్రదర్శనను తిలకించిన 50కి పైగా పాఠశాలలు, కళాశాలలకు చెందిన 10 వేలకు పైగా విద్యార్థులు**
**- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన అంతరిక్షంలో మోదీతో సెల్ఫీ**
**- చంద్రయాన్ విజయానికి గర్వించటంతో పాటు, భూమి మీద పర్యావరణాన్ని కాపాడుకోవాలని సందేశం**

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గూడూరులో ఏర్పాటు చేసిన అంతరిక్ష విశేషాల చిత్ర ప్రదర్శన (ఫోటో ఎగ్జిబిషన్) మూడు రోజుల పాటు ఆసక్తికరంగా సాగింది. ఆగస్టు 23న గూడూరు శాసనసభ్యులు డా. పాశిం సునీల్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభమైన ఈ ప్రదర్శనను గూడూరులోని 50కి పైగా పాఠశాలలు, కళాశాలలకు చెందిన 10వేల మందికి పైగా విద్యార్థులు తిలకించారు. జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా గూడూరులోని వివిధ పాఠశాలల విద్యార్థులకు నిర్వించిన పోటీల్లో ప్రథమ ద్వితియ తృతియ స్థానాల్లో నిలచిన విద్యార్థులకు ప్రతిరోజు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాల్లో బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా



ఏర్పాటు చేసిన అంతరిక్షంలో మోడీతో సెల్ఫీ కౌంటర్ విద్యార్థులను విశేషంగా ఆకర్షించింది. ప్రతి ఒక్కరూ సెల్ఫీ దిగేందుకు ఆసక్తి చూపించారు. ప్రదర్శనలో భాగంగా ఐ.సి.డి.ఎస్, ఆరోగ్య, సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ, పోస్టల్ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ భారత ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన విశేషాలను పిల్లలకు తెలియజేశాయి. రెండోరోజు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అంతరిక్ష వారోత్సవాల అవగాహన ర్యాలీ ప్రత్యేకంగా ఆకట్టుకుంది. శాస్త్రవేత్తల ఛాయా చిత్రాలతో సాగిన ర్యాలీ భారతదేశ విజయాన్ని కళ్ళకు కట్టింది. గూడూరు శాసన సభ్యులు, మున్సిపల్ కమిషనర్ సహా కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రముఖులు నిర్వాహకులను ప్రశంసించారు. విద్యార్థులకు శాస్త్రసాంకేతిక అంశాల పట్ల అవగాహన కల్పించే విధంగా ప్రదర్శనను ఏర్పాటు చేయటం పట్ల అభినందలు తెలియజేశారు.

**పర్యావరణ పరిరక్షణ సందేశం**

చంద్రయాన్ -3 విజయం ప్రతి భారతీయుడు గర్వించవలసిన అంశమని, అదే సమయంలో భూమి మీద పర్యావరణాన్ని కూడా కాపాడుకోవలసిన అవసరం ఉందని కార్యక్రమానికి విచ్చేసిన వక్తలు అభిప్రాయ పడ్డారు. అంతరిక్ష దినోత్సవ ప్రదర్శనలో భాగంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన "అమ్మ పేరిట ఒక మొక్క" సెల్ఫీ బూత్ మరో ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమం చివరి రోజున కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ దిశగా పిలుపునిచ్చారు. విద్యార్థులకు మరింత ప్రయోజనం భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు నాగసాయి సూరిభారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, క్షేత్ర కార్యాలయం, నెల్లూరు ఆధ్వర్యంలో ఈ ప్రదర్శనను ఏర్పాటు చేయటం జరిగింది. సైన్స్ అంటే విద్యార్థుల్లో ఉండే ఆసక్తి మరింత ప్రత్యేకమైనది. ఈ ప్రదర్శన వల్ల వారికి ఎన్నో సందేహాలు తీరాయి. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా వారిలో మరింత అవగాహన పెంచుతుంది ఈ స్ఫూర్తి వారి భవిష్యత్తుకు చక్కని బాటలు వేస్తుంది.

**అంతరిక్ష విశేషాలు తెలుసుకున్నాం**
**- కె. మౌనిక, విద్యార్థిని**

అంతరిక్ష విశేషాల చిత్ర ప్రదర్శన నన్నెంతగానో ఆకట్టుకుంది. ముఖ్యంగా అంతరిక్షంలో మోదీతో సెల్ఫీ నాకెంతో నచ్చింది. అంతరిక్ష రంగంలో భారతదేశం సాధించిన విజయాలు, భవిష్యత్ ప్రణాళికలు... ఇలా అన్నింటి గురించి సమగ్రంగా తెలుసుకోగలిగాను. విద్యార్థులకు ఇదెంతో ప్రయోజనకరం

**పర్యావరణ ప్రాధాన్యత తెలుసుకున్నాం**
**- జి. చందన, విద్యార్థిని**

చంద్రమండలం మీద సాధించిన విజయానికి గర్వపడటంతో పాటు, మన పర్యావరణాన్ని కాపాడుకోవాలన్న సందేశం నాకు ఎంతో నచ్చింది. ముఖ్యంగా అమ్మ పేరిట మొక్క కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణ విషయంలోనూ అవగాహన కల్పించటం ఆనందంగా ఉంది. నేను కూడా మొక్కలు నాటి సెల్ఫీని సామాజిక మాధ్యమాల్లో పంచుకుని మరింత మందికి స్ఫూర్తిగా నిలుస్తాను.



## ముస్లింల దృఢ సంకల్పంతో నిర్మించిన హిందూ దేవాలయం బేష్

**- కితాబిచ్చిన ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు**

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజక



వర్గం పులిచెర్ల మండలం కే కొత్తకోట గ్రామానికి చెందిన కీర్తిశేషులు షేక్ అజీత్ భాష మాత్రం నిత్యం ఆంజనేయులు భక్తుడు నిత్యం ఆరాధించేవాడు అదే కోవలం తన పిల్లలు షేక్ ఫిరోజ్ బాషా, షేక్ చాంద్ బాషా కూడా నిత్యం ఆంజనేయస్వామి పూజలు చేస్తూ గుడి నిర్మాణ కార్యక్రమాలను చేస్తూ, ప్రజా ప్రతినిధులు,ప్రజల చేత మన్నలను పొందుతూ తిరుపతి శాసనసభ్యులైనటువంటి ఆరని శ్రీనివాసులు గారు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ అయినటువంటి గౌరవ చల్ల రామచంద్రారెడ్డి, జనసేన పార్టీ ఇన్చార్జి చిన్న రాయల్, బిజెపి ఇన్చార్జి మదన్ మోహన్ ,ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ ,బిజెపి నాయకులు భాను ప్రకాష్ రెడ్డి, ఇతర ముఖ్య నేతలు (సప్త మందిర సముదాయం )గుడి ని సందర్శించి ఒక ముస్లిమ్ కుటుంబం హిందూ దేవాలయం ని నిర్మించడం చాలా గొప్ప విషయం అంటూ పలువురు కితాబు ఇచ్చారు.

## ముఖ్యమంత్రిని కలసిన ఎస్కే

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** పురాతన ఆలయాల పునర్ణిర్మాణ దాత, మాజీ బోయకొండ గంగమ్మదేవస్థానం చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యస్.కే.వెంకటరమణా రెడ్డి ఆదివారం కుటుంబ సపరివార సమేతంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పుంగనూరు నియోజక వర్గం పై అభివృద్ధి విషయమై చర్చించినట్లు,త్వరలోనే నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయనున్నట్లు అందులో పుంగనూరు నియోజక వర్గానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.



## కుప్పంలో క్షుద్ర పూజలు కలకలం

**-ప్యాలెస్ రోడ్డులోని ఆంధ్ర బ్యాంక్ ఎదురుగా క్షుద్ర పూజలు**
**- నడిరోడ్డులో ముగ్గేసి క్షుద్ర పూజలు**
**- ముగ్గు చుట్టూ పూజలు చేయడంతో పాటు జంతు బలి ఇచ్చినట్లు రక్తపు మరకలు**
**- అర్ధరాత్రి దాటిన తర్వాత క్షుద్ర పూజలు చేసి ఉంటారని స్థానికులు అనుమానం**
**- కుప్పం కలకలం రేపిన క్షుద్ర పూజల వ్యవహారం**

కుప్పం, మేజర్ న్యూస్: కుప్పం పట్టణంలో క్షుద్ర పూజలు కలకలం రేపుతోంది. పట్టణంలోని ప్యాలెస్ రోడ్లో ఆంధ్ర బ్యాంక్ ఎదురుగా రోడ్డు డివైడర్ మధ్యలో గుర్తుతెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు చేయడం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు మధ్యలో ముగ్గేసి అందులో ఎర్రటి గుడ్డ, పసుపు కుంకం తో పాటు కొబ్బరికాయ కొట్టి పూజలు చేశారు. ముగ్గు చుట్టూ రక్తపు మరకలు ఉండడంతో జంతుబలి ఇచ్చి ఉంటారని స్థానికులు పేర్కొంటున్నారు. అర్ధరాత్రి దాటిన తర్వాత క్షుద్ర పూజలు చేసి ఉంటారని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే కోపం పట్టణంలో ఎప్పుడు జన సంచారం ఉండే ప్రాంతంలో నడిరోడ్డుపై ఎవరూ చూడకుండా క్షుద్ర పూజలు ఎవరు చేశారన్నది ప్రస్తుతం చర్చనీయంగా మారింది.



## ప్రేక్షకులను అలరించిన దుర్యోధన వధ ఘట్టం

**- భక్తి శ్రద్ధలతో అగ్నిగుండ ప్రవేశం**
**- ముగిసిన మహాభారత ఉత్సవాలు**

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రామచంద్రపురం మండలం లోని సి,రామపురం శ్రీ కృష్ణ ద్రౌపది సమేత ధర్మరాజుల మహాభారత మహొత్సవం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం దుర్యోధుని వధ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఆలయం ప్రాంగణంలో భారీ దుర్యోధనుడు విగ్రహం ఏర్పాటు చేశారు. శ్రీ వెంకటేశ్వర నాట్య కళామండలి కళాకారులు యుగంధర్ దుర్యోధునుడుగా, వేణునాథ రెడ్డి భీముడుగా వేషాలు వేసుకొని మొదటిగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దుర్యోధన విగ్రహం వద్ద భీముడు, దుర్యోధునుడు యుద్ధ సన్నివేశాలు అద్భుతంగా ప్రదర్శించారు. సుమారు రెండు గంటల పాటు ప్రదర్శించిన దుర్యోధన వధ ఘట్టాన్ని ప్రజలు ఆకట్టుకునేలా వివిధ పాటలు, పద్యాలు పాడి ప్రదర్శన చేశారు. ఈ ఘట్టాన్ని తిలకించడానికి చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు.

**భక్తి శ్రద్ధలతో అగ్నిగుండ ప్రవేశం:** మహాభారతం మహొత్సవంలో భాగంగా ఆదివారం సాయంత్రం ఆలయం ముందు అగ్నిగుండం ఏర్పాటు చేశారు. భక్తులు స్నానాలు ఆచరించి ఉపవాసాలు ఉండి ఆలయంలో కంకణాలు ధరించి భక్తిశ్రద్ధలతో అగ్నిగుండ ప్రవేశం చేశారు. మొదటిగా ద్రౌపతి దేవి అమ్మవారు విగ్రహంతో అగ్నిగుండ ప్రవేశం చేసిన వెంటనే భక్తులకు అన్నదానం చేశారు. ఈ మహాభారతం మహొత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా ఆలయ కమిటీ ధర్మకర్త, సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు.





## శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో
# ఆక్టోపస్ దళం మాక్ డ్రిల్

**తిరుపతిబ్యూరో మేజర్‌న్యూస్:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఆదివారం తెల్లవారు జామున టిటిడి విజిలెన్స్ సిబ్బంది, ఆక్టోపస్ దళం మాక్ డ్రిల్ నిర్వహించారు. ఉగ్ర వాదులు చొరబడినప్పుడు, ఏదేని అత్యవసర పరిస్థితులు వాటిల్లినప్పుడు ఎలా ఎదుర్కోవాలి, భక్తులను ఎలా రక్షించాలి అనే విషయాలను మాక్ డ్రిల్ ద్వారా చేసి చూపారు. ఆక్టోపస్ దళాలు రాష్ట్రంలోని వివిధ ప్రముఖ స్థలాలు, ఆలయాలు, ప్రభుత్వరంగ సంస్థల్లో ఏటా మాక్ డ్రిల్స్ నిర్వస్తారు. ఈ కార్యక్రమంలో విజివో నందకిషోర్ ఏవీఎస్వో సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి గడ్కరీతో ఆదేశాలతో కేంద్ర కమిటీ రాక

**- ఎంపీ గురుమూర్తి, ఆర్టీసీ అధికారులతో కలిసి తిరుపతి బస్టాండులో సమీక్ష సమావేశం**
**- బస్టాండ్ ప్రాంగణాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకొన్న కేంద్ర కమిటీ సభ్యులు**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతిలో ఇంటర్ మోడల్ బస్టాండ్ నిర్మించేందుకు కార్యాచరణ వేగవంతం అయ్యింది. నిర్మాణ పనులకు టెండర్లు పిలిచి వేగవంతం చేయాలని కోరుతూ గత వారం ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని తిరుపతి ఎంపీ డా. గురుమూర్తి కలిసి చర్చించిన తరువాత త్వరిత గతిన పనులు మొదలయ్యేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో నేడు నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ సీఈఓ ప్రకాష్ గౌర్, ప్రాజెక్ట్ డైరెక్టర్ పూజా మిశ్రా తిరుపతి విచ్చేశారు. తిరుపతి బస్టాండులో సమీక్షా సమావేశం నిర్వహించిన పిదప బస్టాండ్ ప్రాంగణాన్ని పరిశీలించి వివరాలను తెలుసుకొన్నారు. అనంతరం తిరుపతి ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ మల్టి మోడల్ బస్టాండ్ నిర్మాణ పనులు వైఎస్. జగన్మోహన్ రెడ్డి నేతృత్వం లోని గత ప్రభుత్వ హయాంలోనే అన్ని అనుమహులు వచ్చాయని కానీ బస్టాండ్ డిజైన్ లలో కొన్ని మార్పులు కోరడంతో అవి సిద్ధం అయ్యేలోగా ఎన్నికల కోడ్ రావడంతో నిర్మాణ ప్రక్రియ ఆగిందని అన్నారు. ఇంటర్ మోడల్ బస్టాండ్ నిర్మాణం భవిష్యత్ ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని



అధునాతనంగా నిర్మిస్తున్నారని అన్నారు. ఈ నిర్మాణాలు ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఉండనున్నాయని ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉండేలా బస్ టెర్మినల్, వాణిజ్య సముదాయాలు, ఫుట్ ఓవర్ బ్రిడ్జి, బస్టాండ్, రైల్వే స్టేషన్ ని అనుసంధానం చేస్తూ స్కై వాక్, డార్మెటరీలు, ఎలక్ట్రిక్ బస్సులు ఛార్జింగ్ చేసేందుకు అనుకూలంగా ఛార్జింగ్ స్టేషన్ మొదలగు సౌకర్యాలతో రూపుదిద్దుకోనుందని ఆయన తెలియజేసారు. ఈ నిర్మాణానికి సంబంధించి ఏవైనా పరిపాలన అనుమతులు అవసరమైన పక్షంలో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన స్పందించినట్లయితే టెండర్లు పూర్తయి త్వరలో పనులు మొదలవుతాయని ఎంపీ తెలియజేసారు.

## ఉపాధి హామీలో...
# అక్రమాలకు పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్ల సస్పెన్షన్

**- 4.45 లక్షలు రికవరీకి ఆదేశాలు**
**- సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు**
**- పీడీ రాజశేఖర్**

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలో గతంలో జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించి నిర్వహించిన సామాజిక తనిఖీలో అక్రమాలు బయట పడడంతో నలుగురు ఫీల్డ్ అసిస్టెంట్లను సస్పెండ్ చేసినట్లు అధికారులు తెలిపారు.స్థానిక పెద్దపంజాణి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో పెద్దపంజాణి మండలానికి సంబంధించి ఉపాధి హామీ పథకం బహిరంగ సభను నిర్వహించారు. 2023 వ సంవత్సరం ఏప్రిల్ నెల నుంచి 2024 మార్చి వరకు మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా 1238 పనులు నిర్వహించారు. దీనికి ఎస్ఆర్ఈజీఎస్ కింద 5.10 కోట్లు ఖర్చు చేశారు. హార్టికల్చర్ సాగుకు గానూ రైతులకు అందజేసిన మామిడి మొక్కల నిర్వహణలో లోపాలు ఎక్కువగా ఉన్నట్లు సామాజిక తనిఖీ బృందం గుర్తించింది. హార్టికల్చర్ సాగులో నిర్లక్ష్యంగా వ్యవహరించి అక్రమాలకు పాల్పడిన



నలుగురు ఫీల్డ్ అసిస్టెంట్లును ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజశేఖర్ సస్పెండ్ చేశారు. అప్పినపల్లె పంచాయతీలో ఫీల్డ్ అసిస్టెంట్ రాధాకృష్ణ,రాయల్ పేట పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ శంకరమ్మ, పెద్ద వెలగటూరు ఫీల్డ్ అసిస్టెంట్ సద్దాం హుస్సేన్, కొలతూరు ఫీల్డ్ అసిస్టెంట్ ఈశ్వరయ్యలను ఈ సందర్భంగా విధుల నుంది తొలగించారు. వివిధ పనులకు సంబంధించి 4.45 లక్షల రూపాయలను రికవరీ చేయాలని పిడి అధికారులను ఆదేశించారు. అనంతరం జరిగిన సామాజిక బహిరంగ సభలో పిడి రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉపాధి హామీ పనులను చేస్తోందని దీనిపై సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. రైతులకు ఉపయోగపడే ఎన్నో రకాల పనులను కేంద్ర ప్రభుత్వ సహాయంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూలీలు వలసలు వెళ్లకుండా తమ స్వగ్రామాల్లోనే ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేసుకునేందుకు వీలుగా చెరువులు,కుంటలు తదితరాల పనులు చేయిస్తూ కూలీ ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. జాబ్ కార్డులు ప్రతి గ్రామంలోనూ ఖచ్చితంగా ఉండేలా చూస్తూ,అవసరం ఉన్న ప్రతి వారు ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా గ్రామీణ ప్రజలను చైతన్య పరచాలని అధికారులను ఆదేశించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు,టెక్నికల్ అసిస్టెంట్లు, ఏపీతో సహా గ్రామాల్లో పర్యటించాలని ఉపాధి కూలీలు పనులు చేసే చోట కనీస సౌకర్యాలు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పనులు చేసిన వెంటనే బిల్లులు మంజూరయ్యేలా ఏపీవో వ్యవహరించాలన్నారు. ఉపాదా హామీ పథకం అమలులో అధికారులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి గంగాభవాని, ఎపీడి రవికుమార్, పెద్దపంజాణి ఎంపీడీవో అబ్దుల్ రహీం, మండల స్థాయి అధికారులు ఉపాధి హామీ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీపీ మండల్ జయంతి

**- నివాళులర్పించిన నగర మేయర్ డాక్టర్ శిరీష, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం**

**తిరుపతి నగరం, మేజర్‌న్యూస్:** బీసీ రిజర్వేషన్ పితామహుడు బిపి మండల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీసీ సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో డి.బి.ఆర్ హాస్పిటల్ రోడ్డులోని బీపీ మండల్ విగ్రహం వద్ద ఆదివారం ఉదయం 106వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర బీసీల రిజర్వేషన్ పితామహుడు బిపి మండల్ (బిందెశ్వరి ప్రసాద్ మండల్ భారతదేశ పార్లమెంట్ సభ్యుడు, మాజీ బీహార్ ముఖ్యమంత్రి, సంఘ సంస్కర్త అతను రెండవ ఎరగబడిన తరగతుల కమిషన్ (మండల్ కమిషన్‌గా సుపరిచితం) చైర్మన్గా వ్యవహరించాడు. వారి గురించి చెప్పాలంటే ఎంతో వుందని తెలిపారు. భారత దేశానికి స్వాతంత్ర్యం 1947లో వచ్చిన దేశంలో 60 శాతం బీసీ వర్గాలకు నిజమైన స్వాతంత్రం 1990 లోనే బీపీ మండల్ పోరాటంతోనే 27% రిజర్వేషన్ వల్లే వచ్చింది. ఈరోజు బిసి ఓబిసి వర్గాలకు చెందిన ఉద్యోగులు గాని మరియు బీసీ వర్గాల పిల్లలు గానీ కేంద్ర ప్రభుత్వ సంస్థలలో విద్యా ఉద్యోగాల్లో 27% రిజర్వేషన్లు పొందుతున్నారు. అంటే అది శ్రీ బీపీ మండల్ యొక్క కృషి, అవిశ్రాంత పోరాటం అటువంటి మహానుభావుడి జయంతి నేడు వారికి నివాళులర్పించడం మన అదృష్టమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, బీసీ సంరక్షణ సమితి గౌరవ అధ్యక్షుడు బుసగాని లక్ష్మయ్య, కార్పొరేటర్లు నారాయణ, అనిత, అకిపల్లి లక్ష్మయ్య, సాకం ప్రభాకర్, అశోక్ సామ్రాట్ యాదవ్, కేశవులు, వాసు యాదవ్, రఫీ, వెంకటరమణ, రమణ, బాబు, అరుణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు

**తిరుపతి నగరపాలక సంస్థ, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు చేసినట్లు కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ తెలిపారు. ఆగస్టు 26వ తేదీ సోమవారం శ్రీకృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా ప్రభుత్వ సెలవు దినం కావడం వలన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు చేసామని, ఈ విషయాన్ని నగర ప్రజలకు తెలియజేస్తున్నామని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. రానున్న సోమవారం యధావిధంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తామని కమిషనర్ తెలిపారు.

# శ్రీ గీత మందిరంలో నేటి నుంచి సెప్టంబర్ 3 వరకు శ్రీకృష్ణ జయంతి ఉత్సవాలు

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరులోని శ్రీ కామాక్షి సమేత సదాశి వేశ్వర ఆలయంలో ఉన్న శ్రీ గీతా మందిరం (గీత సేవా సమాజం వారిచే) ఈనెల 26వ తేదీ నుండి వచ్చేనెల మూడో తేదీ వరకు శ్రీకృష్ణ జయంతి మహోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శ్రీ గీతాసేవా సమాజం అధ్యక్షులు తెలిపారు. అందులో భాగంగా ఈ నెల 26వ తేదీ సోమవారం అఖండ గీతా పారాయణం, 27, 28, 29, వచ్చే నెల ఒకటి,2 వ తేదీలలో వేదాంతం శ్రీ శ్రీనివాస భట్టాచార్యులు వారిచే ప్రవచనాలు ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలకు ఉంటాయని తెలిపా రు. అలాగే ఈ నెల 30వ తేదీ శుక్రవారం శ్రీ రుక్మిణి కళ్యాణంను శ్రీధర్ రాజు డాక్టర్ సుభాషిణి దంపతులచే, 31వ తేదీ అన్నదానం శనివారం శ్రీ గీతా సేవా సమాజం వారిచే, వచ్చే నెల మూడో తేదీ ఆదివారం గోపూజ కార్యక్రమాలను, తోలోత్సవం, వసంతోత్సవం నిర్వహించినట్లు తెలిపారు. భక్తులు శ్రీకృష్ణ జయంతి మహోత్సవంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.



## ఎన్‌పిఎల్ క్రికెట్ టోర్నీ విజేతకు బహుమతుల ప్రదానం



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మునిసిపల్ కొత్త పేట ఎన్టీఆర్ క్రికెట్ స్టేడియంలో ఎన్ పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ లో విజయం సాధించిన జల్సా బాయ్స్‌కి రూ.31,111లు, ప్రైజ్ మని ట్రోఫీని , బహుమతుల ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గం ఇంచార్జి పి.ఎస్. మునిరత్నం, గోపినాథ్, సతేంద్ర శేఖర్, చెక్కునత్తం మణి, జెకె సంతోష్, సోము, మంజు, అప్పు, ఇర్ఫాన్, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## పాణ్యం శ్రీనివాస శర్మకు డాక్టరేట్ ప్రదానం



**బంగారుపాల్యం, మేజర్‌న్యూస్:** మండలంలోని మొగిలి గ్రామానికి చెందిన జాతకరత్న పాణ్యం శ్రీనివాస శర్మ కుఆదివారం పురోహితం ఆచార పద్ధతి కార్యక్రమం నిర్వాహణ పురోహితం సంస్కృతి సంప్రదాయ విధి విధానాలు పాటించడం విషయ పరిజ్ఞానం సేకరణ గురించి వివరించి నందుకు "నీతి అయోగ్ సెంట్రల్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా భారత్ వర్చువల్ యూనివర్సిటీ వారి ద్వారా గౌరవ డాక్టరేట్ పొందడం ద్వారా శ్రీనివాస శర్మ హర్షం వ్యక్తం చేశారు. అంతా తాను నమ్ముకున్న కామాక్షి సమేత మొగిలి శ్వర స్వామి దయ అని ఆయన మరొకసారి గుర్తు చేసుకున్నారు. తనకు గౌరవ డాక్టరేట్ ప్రధానం రావడం పట్ల ఈ క్రెడిట్ పూర్తిగా తమ తల్లిదండ్రులకు చెందాలని వారి ద్వారా సంక్రమించిన ఈ విద్య తనని ఈరోజు ఈ స్థాయికి తీసుకెళ్లిందని ఆయన మరొకసారి గుర్తు చేసుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు.

## అర్ధమాలలో విద్యుత్ కాంతులు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని అర్ధమాల పంచాయతీలో నూతంగా ఏర్పాటు చేసిన విద్యుత్ కాంతులతో వీధులు కాంతివంతంగా తయారయ్యాయి.గత ప్రభుత్వంలో పంచాయతీలలో నిధులు లేక ఏ పని చేయలేని పరిస్థితిలో ఉన్న పంచాయతీ పాలకులు నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడంతో పంచాయతీలలో అభివృద్ధి ఊపందుకుంది.గత కొన్ని రోజులగా అందకారంలో ఉన్న అర్ధమాల పంచాయతీని నేడు స్థానిక సర్పంచ్ పెంచలయ్య, నాయకులు పాలచురు సుబ్బరామయ్య, నరేంద్ర చొరవతో వెలుగులోకి తీసుకొచ్చారు.రాత్రి ఏడు దాటితే విష సర్పాలు క్రిమికీటకాలు తప్ప మనుషులు కనిపించే వారు కాదు.ఎన్నో రోజుల నుండి అంధకారంలో నరకయాతన పడుతున్న ప్రజలకి నేడు ఉపశమనం లభించింది.దీంతో గ్రామస్తులు ఆనందంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సర్పంచ్ చొరవతో బోరు ఏర్పాటు



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** మండలంలోని చెనప్పనాయుడు పేట గ్రామ పంచాయతీ చెందిన సర్పంచ్ పసల స్వప్న చొరవతో గ్రామంలో త్రాగు నీటి బోరు పాయింట్ ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు త్రాగు నీటికి ఇబ్బంది పడుతున్నారని తమ దృష్టికి తీసుకురావడంతో గ్రామ ప్రజల త్రాగు నీటి అవసరాల మేరకు బోరు పాయింట్ ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు.అదేవిదంగా చెన్నప్పనాయుడు పంచాయ తీలో ఏ సమస్య ఉన్న వెంటనే ప్రజలు తమ దృష్టికి తీసుకొనిరావాలని తెలియచేసారు.అదేవిదంగా మారుతున్నా వాతావరణం దృష్ట్యా పంచాయతీలోని ప్రజలు సీసనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియచేసారు.అంతే కాకుండా పంచాయతీ శుభ్రత పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నామని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సురేష్, పసల రమణ తదితరులు పాల్గొన్నారు.

## చేడిమాల వద్ద తప్పిన పెను ప్రమాదం



**చిల్లకూరు మేజర్‌న్యూస్:** టిప్పర్ డ్రైవర్ మద్యం మత్తులో విద్యుత్ స్తంభంను ఢీకొన్న సంఘటన పెను ప్రమాదం తప్పింది. ఆదివారం మద్యాహ్నం నాలుగు గంటల సమయంలో మండల పరిధిలోని చేడిమాల గ్రామం వద్ద సాగరమాల రహదారికి మెటీరియల్ తోలుతున్న లారీ అదుపు తప్పి గ్రామం మద్యలో ఉన్న విద్యుత్ స్తంభంను ఢీకొట్టింది. అయితే ఆ సమయంలో అక్కడ ఎవ్వరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఇదే సమయంలో విద్యుత్ స్తంభం కూడ దెబ్బతినక పోవడం కూడ గ్రామస్తులు ఊపిరి తీసుకున్నారు. రహదారి గుత్తేదారు నిర్లక్ష్యం కారణంగా లారీలు ఇష్టారాజ్యంగా ఇప్పటికే పలు ప్రాంతాల్లో ప్రమాదాల్లో వాహనదారులు చనిపోవడం, క్షతగాత్రులుగా మారారు. అయినా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వారిని నియంత్రణ చేయకుండా మామూళ్ల మత్తులో జోగుతున్నట్లు విమర్శలు వచ్చిపడుతున్నాయి. ఇకనైనా అధికారులు అసలే ప్రమాదకరమైన మండల ప్రధాన రహదారిపై సాగరమాల లారీలను వేగం నియంత్రించి ప్రమాదాలు నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా బుల్లెట్ రమణ పుట్టినరోజు వేడుకలు

**- పలు డివిజన్లో పేదలకు అన్నదానం, పండ్లు పంపిణీ**
**- సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన పలువురు నేతలు**

**తిరుపతి, మేజర్ న్యూస్:** ఉదార స్వభావుడు మానవత్వం కలిగిన సేవ తత్పరుడు బుల్లెట్ రమణ అని పలువురు రాష్ట్ర నేతలు కొనియాడారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బుల్లెట్ రమణ పుట్టినరోజు వేడుకలు ఆదివారం నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పరిధిలోని 24వ డివిజన్ ఇందిరానగర్ లో బుల్లెట్ రావణ పుట్టినరోజు సందర్భంగా ఆయన మద్దతుదారులు భారీ కేక్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బుల్లెట్ రమణ హాజరై కేక్ కట్ చేసి పార్టీ నాయకులు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నగరంలో పలు ప్రాంతాలలో ఆయన మద్దతుదారులు సేవా కార్యక్రమాలలో చేపట్టారు. 29వ డివిజన్లో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి భారీ కేకును కట్ చేసి పేదలకు అన్నదానం చేశారు. అనంతరం పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని పేదలకు అన్నదానం చేశారు. అలాగే చెంచులక్ష్మి యానాది కాలనీలో స్థానిక కాలనీవాసులకు 2000 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా బుల్లెట్ రమణకు మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్ మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మ, పార్లమెంట్ అధికార ప్రతినిధి ఊట్ల సురేందర్ నాయుడు, టిడిపి రాష్ట్ర నాయకులు సురా సుధాకర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కోడూరు బాలసుబ్రమణ్యం ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి బుల్లెట్ రమణ సేవ నిరుతిని కొనియాడారు. అలాగే 50 డివిజన్ల అధ్యక్ష, కార్యదర్శులు, కాపు సంక్షేమ సంఘం ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో బుల్లెట్ రమణాను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. రజక సంఘం నేతలు కరాటే చంద్ర, అక్కినపల్లి లక్ష్మయ్య, వడ్డెర సంఘం నాయకులు నాగరాజు, రమణ రమణను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పదవి బాధ్యతలు చేపట్టి వంద రోజులలో ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ.....ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను దశలవారీగా ప్రజలకు అందజేస్తూ ముందుకెళుతున్న ఆయనకు శ్రీవారి ఆశీస్సులు మెండుగా ఉండాలని, అలిపిరి పాదాల వద్ద టీడీపీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు సమర్పించి శ్రీవారిని వేడుకున్నారు. అనంతరం 24వ డివిజన్ ఇందిరానగర్ లో బుల్లెట్ రావణ పుట్టినరోజు సందర్భంగా ఆయన మద్దతుదారులు భారీ కేక్ ను ఏర్పాటు చేశారు. అలాగే 29వ డివిజన్లో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి భారీ కేకును కట్ చేసి పేదలకు అన్నదానం చేశారు. తర్వాత పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని పేదలకు అన్నదానం చేశారు. అలాగే చెంచులక్ష్మి యానాది కాలనీలో స్థానిక కాలనీవాసులకు 2000 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర బీసీ సెల్ అధ్యక్షులు మేడికుర్తి విశ్వనాథం, నగర ఎస్టీ సెల్ అధ్యక్షులు రాజారాం వార్డు అధ్యక్షులు ఆనంద్, రాణమ్మ, లలితమ్మ, సరళమ్మ, కుమార్, జగదీశ్ రెడ్డి, కుప్పయ్య, శ్రీనివాసులు, 29, 23, డివిజన్ల నాయకులు కల్పన, జయంతి, శేషు, కోటేశ్వరరావు, కుమార్ పాల్గొన్నారు.





# అకారణంగా చిరుద్యోగులను తొలగించడం భావ్యం కాదు

**- ప్రజా ప్రతినిధులు అధికారులను ప్రశ్నిస్తే టిడిపి వాళ్లు ఆరోపణలు చేస్తారా : సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి**



చిట్టమూరు మేజర్ న్యూస్: మండలంలోని పలు పంచాయతీల్లో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు,వివోఏలను అకారణంగా తొలగించడం భావ్యం కాదని,ప్రజా ప్రతినిధులు అధికారులను ప్రశ్నిస్తే తెలుగుదేశం పార్టీ వాళ్లు విమర్శలు చేయడం ఏంటని వైఎస్ఆర్సిపి చిట్టమూరు మండల కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి విమర్శించారు. అధికారులు సైతం తెలుగుదేశం పార్టీ నాయకులకు తలొగ్గి చిరుద్యోగులను తొలగించ డాన్ని తప్పుబట్టారు.2014లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అప్పటికే పని చేస్తున్న యాకసిరి,ఆరూరు ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించి తెలుగుదేశం కార్యకర్తలకు అవకాశం కల్పించిందన్న సన్నారెడ్డి 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్సిపి ప్రభుత్వం 2021-22లో యాకశిరి,ఆరూరులో పనిచేస్తున్న ఎఫ్ఏలపై అవినీతి ఆరోపణలు రావడం,అక్రమాలకు పాల్పడ్డారని రుజువు కావడంతో ఉన్నతాధికారులు విధుల నుండి తొలగించి కొత్త వారిని నియమించడం జరిగిందన్నారు.ఆలేటిపాడులో ఉపాధి హామీ కూలీల ఏకగ్రీవ తీర్మానంతో ఎఫ్ఎను తొలగించారన్నారు.వైయస్సార్సీపి హయాంలో ఒక్క వివోఏను కూడా తొలగించలేదని, అందరికీ అందుబాటులో ఉండి పని చేస్తున్న ఎఫ్ఏలు,వివోఏలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కక్షగట్టి తొలగించడం ప్రజాస్వామ్యాన్ని పాతరేయడమేనన్నారు.రాజకీయ లబ్ధి కోసమే వివోఏలు,ఎఫ్ఏలను నాయకుల ఆదేశాల మేరకు అధికారులు తొలగించారని,ఏ కారణాలతో తొలగించారో చెప్పే ధైర్యం లేకపోవడం సిగ్గుచేటన్నారు.ఇదే అన్యాయాన్ని సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తితే బరితెగించి లేనిపోని ఆరోపణలు చేయడం హేయమైన చర్య అన్నారు.ఓడిపోయామే కానీ లొంగిపోమని తెలుగుదేశం పార్టీకి చిట్టమూరులో ఎమ్మెల్యే మెజారిటీ 750 ఓట్లేనన్న శ్రీనివాసులు రెడ్డి ప్రజల విశ్వాసంతో మండలంలో 3050 ఓట్ల ఎంపీ మెజారిటీని వైయస్సార్సీపీ సాధించిందన్న విషయాన్ని గుర్తెరగాలన్నారు.ప్రజా సంక్షేమానికి పనిచేసిన వైఎస్ఆర్సిపి ప్రభుత్వం,నాయకులపై విమర్శలు నేతి బీర చందమేనన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బలాబలాలు నిరూపితమవుతాయన్నారు.

## లక్పతి దీదీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** లక్పతి దీదీ రుణా లను గ్రామ సమైక్య మహిళలు సద్వినియోగం చేసుకోవాలని వెదురుకుప్పం ఏపిఎం కవిత కోరారు. ఆదివారం ప్రధానమంత్రి మోడీ మహారాష్ట్రలో లక్పతి దీదీ కార్యక్రమాన్ని ప్రారంభించిన నేపథ్యంలో వెదురుకుప్పంలో గ్రామ సమైక్య మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గ్రామ సమైక్యనుండి 5 మంది దీదీలను ఎంపిక చేసి వారికి అవగాహన కల్పించారు ప్రతి మహిళ లక్ష్యాధికారి కావాలన్నా దృఢ సంకల్పంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ సమైక్య మహిళా సంఘాలకు రుణాలు మంజూరు చేయడం జరుగుతోందన్నారు. మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకొని కుటుంబాలను ఆర్థిక పరిపుష్టితో ఎదగాలన్నారు. అనంతరం ఆగస్టు నెలలో నాలుగు కోట్ల 90 లక్షల రూపాయల బ్యాంకు మెగా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో వెదురుకుప్పం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి, జీడి నెల్లూరు తెలుగు యువత అధ్యక్షుడు గురుశాల కిషన్ చంద్, టిడిపి నాయకులు గాలి బాబు నాయుడు, చాణిక్య ప్రతాప్, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాముల శేషాద్రి కుమార్, సర్పంచ్ శ్రీనాథ్ రెడ్డి, సీసీలు, సంఘమిత్రాలు పాల్గొన్నారు.

## రేపటి నుంచి గంగ జాతర



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని బజారు వీధిలో వెలసిన గ్రామ దేవత పిడికిలి గంగ జాతర ఉత్సవాలను ఈ నెల 27 వ తేదీ నుంచి సెప్టెంబర్ 4 వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. అందులో భాగంగా ఈ నెల 27 వ తేదీ మంగళవారం ఉదయం 5 గంటల నుంచి 11 గంటల వరకు గ్రామ దేవత శ్రీ ఆరేటమ్మకు విశేష అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అలాగే అదే రోజు రాత్రి గంగ జాతర చాటింపు,వచ్చే నెల 1 వ తేదీ నుంచి 3 వ తేదీ వరకు గెరిగ పుర వీధుల్లో ఊరేగింపు,3 వి తేది మంగళవారం రాత్రి చాటు బండి ఊరేగింపు,4 వ తేదీ గంగ జాతరను నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.అదే రోజు సాయంత్రం పాట కచ్చేరి ఉంటుందని తెలిపారు. అనంతరం జాతరకు సంబంధించిన గోడకర పత్రాలు విడుదల చేశారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**బంగారుపాళ్యం, మేజర్ న్యూస్:** మండలంలోని గుండ్లకట్టమంచి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 1986-1987వ సంవత్సరం10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు అందరూ ఆదివారం వారు చదివిన పాఠశాలలో కలుసుకున్నారు. వారు చదువుకొనే రోజుల్లో చేసిన అల్లరి మిగతా జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఒకరిని ఒకరు పలకరించుకొంటు ఆనందంగా గడిపారు. అనంతరం విందు భోజనాలు ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# తాళమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**గూడూరురూరల్, మేజర్‌న్యూస్:** పట్టణ శివారులో వెలసిన గ్రామదేవత శ్రీశ్రీ తాళమ్మ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గూడూరు పట్టణ, పరిసర ప్రాంతాల నుండి భక్తులు విరివిగా పాల్గొని గ్రామదేవత శ్రీ శ్రీ తాళమ్మ అమ్మవారికి పొంగళ్ళు పెట్టి పూజలు నిర్వహించి మెక్కులు తీర్చుకున్నారు. భక్తులు మొక్కులు తీర్చుకుని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. పూజారి భక్తులకు తీర్థ ప్రసాదాల అందించి పూజలు చేయించారు. భారీ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో దేవస్థాన కమిటీ చైర్మన్ చిట్టెం శ్రీనివాసులు గౌడ్ తో పాటు, ఆలయ కమిటీ నిర్వాహకులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# నేడు గోకులాష్టమి వేడుకలు



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణు గోపాల స్వామి ఆలయంలో నేడు ఆలయంలో గోకులాష్టమి, ఆస్థానం, నిత్య నివేదన, 27న ఉట్లోలు తిరువీధి ఉత్సవ నిర్వహించినట్లు ఆలయ అధికారులు సురేష్ బాబు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

# కోడిపందేల శిబిరంపై పోలీసుల దాడి



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** కోడిపందేల శిబిరంపై పోలీసులు ఆదివారం దాడి చేశారు. పోలీసులు కథనం మేరకు మండలంలోని కానూరు రాజుపాలెం అటవీ ప్రాంతంలో కోడి పందెం నిర్వహిస్తున్నారని సమాచారం రావడంతో స్థానిక ఎస్సై శ్రీకాంత్ తన సిబ్బందితో కలిసి కోడి పందెం శిబిరంపై మెరుపు దాడులు చేశామని తెలిపారు. ఈ దాడులలో కోడిపందెం రాయుళ్ళ 19 మందిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కి తరలించామని, అదేవిదంగా వారి వద్ద నున్న 10 బైకులు, 2 కోడి పుంజులు, 17 సెల్ ఫోన్ లు, 3280 రూపాయల నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చెస్తున్నామని తెలిపారు.

# పేకాట స్థావరాలపై దాడులు 9 మంది అరెస్ట్



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** మండలంలోని కొల్లాగుంట పంచాయతీ సమీపంలో ఆదివారం సాయంత్రం పంట పొలాల్లో పేకాట ఆడుతున్నారని సమాచారం అందడంతో సిఐ హనుమంతప్ప, ఎస్సై రాజ్ కుమార్ దాడులు నిర్వహించి 9 మంది నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి ఐదు ద్విచక్ర వాహనాలు, రూ.37 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది పాల్గొన్నారు.

# సారాపై సమరం-ఎస్ఐ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలో నాటు సారా క్రయ, విక్రయాలుపై ప్రత్యేక దృష్టిని సారించి పూర్తిగా అరికట్టడానికి సమరం చేయనున్నట్లు వెదురు కుప్పం ఎస్సై వెంకటసుబ్బయ్య తెలిపారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో శాంతి భద్రతలకు ఆటంకాలు కలిగించే వాటిపై ప్రత్యేక దృష్టిని సారించి శాంతి భద్రతలను కాపాడుతానని దీనికి ప్రజలు సహకరించాలని కోరారు. మండలంలో జూదం, కోడిపందాలు, నిర్వహించే సమాచారాన్ని ప్రజలు తమకు చేరవేయాలని, వాటిని అరికట్టడానికి ప్రత్యేక దృష్టిని సారించనున్నట్లు ఎస్సై తెలిపారు. మండలంలో దొంగతనాలు జరుగుతున్నట్లు సమాచారాలు వస్తున్నాయని, వీటి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రధాన కూడల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్టు ఎస్సై వివరించారు.

# అర్ధరాత్రి ఆలయంలో చోరీ .. హుండీని ఎత్తుకెళ్లిన దొంగలు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కురుగొండ గ్రామంలో వెలసియున్న నాగర్పమ్మ దేవాలయంలో శనివారం రాత్రి ఆలయంలో చోరీ జరిగినట్లు ఆలయ కమిటీ సభ్యులు గెడి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు గర్భగుడి తలుపులు తాళాలు విరగొట్టి నాగర్పమ్మ దేవత హుండీలోని ఎత్తుకెళ్లారని అన్నారు. దీంతో ఆలయ కమిటీ సభ్యులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి ఓజిలి ఎస్ఐ రవిబాబు వారి సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. ఆలయ కమిటీ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిది ఆదర్శ పాలన

**- తెలుగుదేశం నేత లక్కమనేని మధుబాబు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిది శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఆదర్శ పాలన అని తెలుగుదేశం పార్టీ నేత లక్కమనేని మధుబాబు కొనియాడారు. శ్రీకాళహస్తి పట్టణం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి శాసనసభ్యులుగా బాధ్యతలు చేపట్టి 65రోజులు అయిన సందర్భంగా ఈ మీడియా సమావేశం ఏర్పాటు చేశామని లక్కమనేని మధుబాటు తెలిపారు. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి 60 రోజుల వ్యవధిలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎన్నో సంస్కరణలు చేశారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ సహకారంతో శ్రీకాళహస్తిలో నగర వనం అభివృద్ధికి నిధులు మంజూరు చేయించడం హర్షణీయమన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ వారికి కృతజ్ఞతలు తెలియచేయాలన్నారు. బొజ్జల సుధీర్ రెడ్డి శాసనసభ్యులు అయ్యాక శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో దళారీ వ్యవస్థ పూర్తిగా నియంత్రించారని లక్కమనేని మధుబాబు తెలిపారు. వైసీపీ హయాంలో ముక్కంటి ఆలయంలో దళారీలదే హవా కొనసాగేదన్నారు. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక సామాన్య భక్తులకు సులభ దర్శనం బాగా అవుతోందన్నారు. 60 రోజుల పాలనలో బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి రాజీవ్ నగర్ ను పూర్తిగా ప్రక్షాళన చేశారన్నారు. ఇందుకు తాను కూడా ఒక ఉదాహరణ అన్నారు. తన భార్య కౌన్సిలరుగా ఉన్న సమయంలో రాజీవ్ నగర్ లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించామని. అయితే వైసీపీ హయాంలో ఈ స్థలాలు కొందరు దౌర్జన్యంగా కబ్జా చేశారన్నారు. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక వైసీపీ హయాంలో కబ్జా అయిన స్థలాలను పైసా ఖర్చు లేకుండా సుమారు 50 ప్లాట్లను పేదలకు మళ్లీ ఇప్పించానని లక్కమనేని మధు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇక ఇటీవల జరిగిన అధికారుల బదిలీల్లో పైసా వసూలు చేయకుండా పారదర్శకంగా అధికారులను నియమించుకున్నారన్నారు. వైసీపీ హయాంలో అధికారులను బదిలీ చేయాలంటే రూ.లక్షలు వసూలు చేసేవారని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం జరుగుతున్న బదిలీల్లో సైతం అర్హులైన వారందరికీ ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి సిఫారసు లేఖలు ఇచ్చారన్నారు. అధికారులు, ప్రభుత్వ ఉద్యోగుల బదిలీల్లో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కార్యకర్తల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడం నిజంగా అభినందించదగ్గ విషయమని లక్కమనేని మధుబాబు హర్షం వ్యక్తం చేశారు. వైసీపీ హాయాంలో గుడి నుంచి బడి దాకా బదిలీల్లో అవినీతి జరిగిందని లక్కమనేని మధుబాబు ఆరోపించారు. అప్పట్లో డబ్బు లేకుండా బదిలీలు జరిగేవి కావన్నారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి మాత్రం పారదర్శకంగా బదిలీలు చేస్తున్నారన్నారు. ఇక ఇసుక ఉచిత విధానంతో పేదలకు ఎంతో మంచి జరుగుతోందన్నారు. పేదలకు ఉచితంగా ఇసుక ఇవ్వడం అందరం ఆనందించదగ్గ విషయమన్నారు. ఉఛిత ఇసుక విధానంలో కూలీలు, మేస్త్రీలకు ఎంతో మేలు జరుగుతోందన్నారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి శాసనసభ్యులు అయ్యాక అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతోందన్నారు. ఇందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు లక్కమనేని మధుబాబు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ రవీంద్రబాబు, తొట్టంబేడు టీడీపీ నాయకులు ఉన్నం ప్రసాద్, యువ నాయకుడు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# 31న జరిగే ప్రజా కళా ఉత్సవాలను జయప్రదం చేయండి

**పుత్తూరు, మేజర్ న్యూస్:** గ్రామీణ జానపద ప్రజా కళా ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జింక నాగరాజు తెలిపారు. ఆదివారం పుత్తూరు మండలం అయ్యర్ కండ్రిగ గ్రామంలో భజన కోలాట కళాకారుల ఆధ్వర్యంలో ప్రజా కళా ఉత్సవాల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జింక నాగరాజు మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో కనుమరుగైపోతున్న గ్రామీణ జానపద కళాకారులైన పండరి భజన బృందావన భజన చెక్కభజన కోలాట భజన కళాకారులు లో ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్ల అత్యంత ప్రాధాన్యత ప్రాచీన కళలు



కనుమరుగైపోతాయని ఈ కళలను బతికించడానికి ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా చూడాలన్నారు. సమాజానికి ఎంతో ఆనందాన్ని కలిగింపజేసే భక్తిరస కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు మంజూరు చేసి ప్రతి కళాకారునికి మూడు సెంట్లు ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు టీటీడీ లాంటి ధార్మిక సంస్థలలో దేవుని ఉత్సవాలలో గ్రామీణ భక్తిరస కలలైనా భజన కోలాట బృందాలకు ప్రదర్శనలు ఇవ్వడానికి అనుమతిని ఇవ్వాలని ఆయన కోరారు. మాట్లాడుతూ సమాజం అత్యంత నాగరికత గా పెరగడానికి కళలు సంప్రదాయాలు ఎంతో తోడ్పాటు అందించాలని కళల ద్వారానే మన సంస్కృతి ఉట్టిపడుతున్నదని ఆయన గుర్తు చేశారు. ఇలాంటి గ్రామీణ కళాకారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ఈనెల 31వ తేదీన శ్రీకాళహస్తి పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్లో జరిగే ప్రజా కళా ఉత్సవాలకు కళాకారులు పెద్ద సంఖ్యలో హాజరై కళా ఉత్సవాలను జయప్రదం చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి కోలాటం గురువు ముకుంద, కోలాటం గౌరవ అధ్యక్షులు డి మహేష్, ఏఐటియుసి డివిజన్ కార్యదర్శి గోపి, కోలాట బృందం నాయకులు దేశమ్మ, సుబ్బమ్మ, అలివేలు, రవి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాశీవిశ్వేశ్వర మాన్యంలో ఆక్రమణల తొలగింపు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని గోసల కురపల్లి లో వెలసిన శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామివారి మాన్యం భూములు ఆక్రమణకు గురైనట్లు గతంలో పత్రికల్లో వార్తాకథనాలు వచ్చిన సంగతి అందరికీ తెలిసినదే. ఈ మధ్య స్వామి వారి భూములు వ్యవసాయం కొరకు దేవాదాయ శాఖ లీజుకు ఇవ్వాలని బహిరంగ వేలం పాటనిర్వహించాలని ప్రయత్నిస్తే గ్రామస్తులు ఆక్రమణ భూములను ఆక్రమణ తొలగించిన తర్వాతనే వేలం పాటనిర్వహించాలని అడ్డుకోవడం జరిగింది. ఈ నేపత్యంలో ఆదివారం గ్రామస్తులులైన మహేష్, దాన్ రాజ్, వంకర మోహన్, నాగరాజు ఆద్వర్యంలో గ్రామస్తులు, గ్రూపు ఆఫ్ టెంపుల్స్ కార్యనిర్వాహణాధికారి కమలాకర్, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, హరిప్రసాద్‌లు కలసి స్వామి వారి మాన్యం భూమి సర్వేనెంబర్ 156/4 నందుగల 11 ఎకరాల తరి భూమిలో గల ఆక్రమణలను తొలగించడం ప్రారంభించారు. ఐతే కొంత భూమి కోర్టు పరిధి లో ఉంది కాబట్టి దాని యదాస్థితిగా వదిలేసి మిగతా ఆక్రమణలను తొలగిస్తుండగా మద్యాహ్న సమయం లో విష్ణు, నాగరాజ అనువారు వచ్చి జేసిబి కి అడ్డువచ్చి ఆక్షేపణ చేయడం జరిగింది. అప్పుడు గ్రామస్తులు అంతా గుమికూడి గందరగోళం చేశారు. అప్పుడు స్థానిక పోలీసులు ఇరుపక్షాలకు సర్దిచెప్పి, దేవాదాయ భూముల ఆక్రమణకు ఎవరూ అడ్డురాకూడదని, మీకు ఏమైనా పత్రాలు ఉంటే కోర్టుద్వారా నోటీసులు



పంపాలని, అలాకాదని అతిక్రమిస్తే చట్టరిత్యా చర్యలు ఉంటాయని హెచ్చరించడం జరిగింది. జేసిబి సహాయం తో ఆక్రమణలను, అందులో గల వృక్షాలను, బంకులను తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రూపు ఆఫ్ టెంపుల్స్ కార్యనిర్వాహణాధికారి కమలాకర్ మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామస్తులు దేవాదాయ భూముల ఆక్రమణ తొలగింపులో ప్రతిఒక్కరూ సహాయ సహాకారాలు అందించారని, ఇలానే సహాయ సహాకారాలు అందిస్తే చౌడేపల్లి మండలం లో గల దేవాదాయ భూముల ఆక్రమణలను పూర్తిగా తొలగించి దేవాదాయ భూములను దేవస్థానం వారు స్వాధీన పరుచుకుంటామని, ఆక్రమణలను పూర్తిగా తొలగిస్తామని ఆయన అన్నారు.

# ఆర్యవైశులో్ల సేవాతత్పరత ఎక్కువ : ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి ప్రతినిధి/ తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:**

ఆర్యవైశ్యులు సేవాతత్పరులు అని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. శ్రీవాసవి ఆర్యవైశ్య సేవా సమాజం ఆధ్వర్యంలో ఆదివారం పద్మావతి కళ్యాణ మండపంలో వాసవి ఆర్యవైశ్య వృద్ధ దంపతులకు 14వ సామూహిక కనకాభిషేక మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి దంపతులను ఘనంగా సన్మానించారు. ఇళ్లలో కనకాభిషేకం నిర్వహించుకోలేని వారి కోసం సామూహికంగా 108మంది దంపతులకు కనకాభిషేకం చేయడం గొప్ప విషయమన్నారు. ఆర్యవైశ్యుల్లో సేవ సేవా గుణం ఎక్కువని ఆయన కొనియాడారు. ఆర్యవైశ్యులు వ్యక్తిగతంగా వృద్ధి చెంది సమాజ అభివృద్ధికి దోహదపడుతున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీవాసవీ ఆర్య వైశ్య సేవా సమాజం అధ్యక్షులు దిండుకుర్తి నరసింహులు, గౌరవ అధ్యక్షులు సుబ్బరాజు, కార్యదర్శి నరసింహా రావు, పామిడి రామమూర్తి, వూకా వెంకటేష్ గుప్త పాల్గొన్నారు.





# ద్రౌపది దేవికి ఎమ్మెల్యే పులివర్తి నాని పట్టు వస్త్రాల సమర్పణ

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని సి.రామాపురం గ్రామంలో నిర్వహిస్తున్న ద్రౌపది సమేత ధర్మరాజుల స్వామి మహాభారత ఉత్సవాలలో భాగంగా ఆదివారం స్థానిక శాసనసభ్యులు పులివర్తి నాని, రాష్ట్ర టిడిపి నాయకులు మబ్బు దేవనారాయణరెడ్డిలు ద్రౌపది అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే పులివర్తి నానికి ఉత్సవ నిర్వాహకులు మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి దుశ్శాలువతో సన్మానించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, నాయకులు, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.



# చిత్తూరు పార్లమెంట్ ప్రజలకు గోకులాష్టమి శుభాకాంక్షలు

### చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకృష్ణుడి జయంతి సందర్భంగా చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గం ప్రజలందరికీ గోకులాష్టమి శుభాకాంక్షలు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలియజేశారు. ఈ శ్రీకృష్ణ జన్మాష్టమి తన పార్లమెంటు నియోజకవర్గంలో సకాలంలో వర్షాలు కురవడంతో పాటు పాడిపంటలతో పల్లెలన్నీ పచ్చగా ఉండేటట్లు ఆ శ్రీకృష్ణ భగవానుడు కనుకరించాలని, నియోజకవర్గ ప్రజల కోరికలన్నీ నెరవేర్చాలని, పల్లె ప్రాంతాలలోని కుటుంబాన్నీ సుభిక్షంగా ఉండే విధంగా ఆశీర్వదించాలని నంద గోపాలుడని ప్రార్థిస్తున్నట్లు చిత్తూరు ఎంపీ తెలియజేశారు. అలాగే ప్రజల ఆందోళనలన్నింటినీ దొంగిలించి, వారికి ప్రశాంతత, సంతృప్తిని ప్రసాదించాలని మనసా వాచా శ్రీకృష్ణుడిని కోరుకున్నట్లు తెలియజేశారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు.



# పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడమే డిప్యూటీ సీఎం లక్ష్యం

### జనసేన ఇన్‌చార్జ్ డా.నరేష్ గ్రామాల అభివృద్ధే డిప్యూటీ సీఎం లక్ష్యం

### రైతు రాజ్యం తేవడమే పవన్ కళ్యాణ్ లక్ష్యం




**కుప్పం, మేజర్‌న్యూస్:** పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడమే ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లక్ష్యమని జనసేన పార్టీ కుప్పం నియోజకవర్గ ఇన్చార్జి నరేష్ తెలిపారు. ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. నరేష్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు సహకారంతో డిప్యూటీ సీఎం కొణెదల పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నారని ఇందులో భాగంగా శుక్రవారం రోజున రాష్ట్రంలో 13326 పంచాయతీలలో ఒకేసారి గ్రామ సభలు నిర్వహించి జాతీయ స్థాయిలో సైతం ప్రశంసలు అందుకున్నారన్నారు.

దీంతో కూటమి ప్రభుత్వాన్ని ప్రజలంతా ఎంతో అభినందిస్తున్నారని ప్రత్యేకించి డిప్యూటీ సీఎం కొణెదల పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా గ్రామీణ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు గ్రామాలకు సీఎం చంద్రబాబు నాయుడు సహకారంతో ప్రత్యేక నిధులు కేటాయించి గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాధించేందుకు చర్యలు చేపట్టడం ప్రశంస నీయమున్నారు.

# తిరుమలలో అదనపు ఈఓ తనిఖీలు

**తిరుమల, మేజర్‌న్యూస్:**

తిరుమలలో ఆలయ నాలుగు మాడవీధులు, లడ్డూ కౌంటర్లను ఆదివారం టీటీడీ అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. ఇందులో భాగంగా అక్టోబర్ 4 నుండి జరుగునున్న శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమైన గరుడసేవ రోజున లక్షలా దిగా విచ్చేసే భక్తుల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను పరిశీలించారు. అనంతరం లడ్డూ ప్రసాదం కాంప్లెక్స్‌ను పరిశీలించి, భక్తులు రద్దీ ఎక్కువగా ఉన్న సమయంలో అధిక సమ యం వేచి ఉండకుండా, త్వరితగతిన లడ్డూలను పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు పలుసూచనలు చేశారు. అదనపు ఈఓ వెంట విజిఓ సురేంద్ర, ఆలయ ఎవిఎస్ఓ మనోహర్ తదితరులు ఉన్నారు.






జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## టిప్పర్ ఢీకొని యువకుడికి తీవ్రగాయాలు



**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలం లోని ఆమిని గుంట వద్ద జరిగిన ప్రమాదం లో యువకుడి చేతి పై టిప్పర్ వెళ్ళడం తో తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల వివరాల మేరకు పీలేరుకు చెందిన లోకేష్ చౌడేపల్లి మండలం,నాగిరెడ్డిపల్లి లోగల తన అక్క లలిత ఇంటికి వెళ్ళి తిరిగి వెళ్తుండగా ఆమినిగుంట వద్ద తన వెళ్తున్న బైక్ డీ కొట్టడంజరిగింది.క్రిందపడ్డ లోకేష్ చేతి పై టిప్పర్ వెళ్ళడం తో ఆయన తీవ్రంగా గాయపడ్డాడు.చౌడేపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లో ప్రథమచికిత్స అనంతరం,మదనపల్లి ఆసుపత్రికి తరలించారు.

## వెలుగు కార్యాలయంలో లక్‌పతి దిది

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** మండల కేంద్రం లోని వెలుగు కార్యాలయంలో లక్ పతి దిది అవగాహన కార్యక్రమం ఏపిఎం విజయ్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. డ్వాక్రా మహిళలను లక్ష రూపాయలు ఇచ్చి వాటితో వ్యాపారం, పాడి పరిశ్రమ,చిన్న తరహా పరిశ్రమలు పెట్టి లక్షాధిపతులుగా చేయాలని కేంద్రప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని..మండలం తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు చెంగలరాయ్ యాదవ్ ఆధ్వర్యంలో మహిళలకు లక్ పతి దిది ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సందాని, మండల తెలుగు యువత మురళి మోహన్, జనసేన నాయకులు రాజేష్, నరేష్ మరియు సంఘమిత్రాలు మహిళలు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పారిశుద్ధ కార్మికులకు యూనిఫామ్ విరాళం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు తమిళనాడు తిరుచి వాస్తవ్యులు ఎస్.తాయిమాన్ సెల్వం కవిత భక్తులు దేవస్థానంలో పనిచేస్తున్న మహిళ పారిశుద్ధ కార్మికులకు 54 యూనిఫామ్ వస్త్రాలను దేవస్థానం డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి దేవస్థానం ఏఈఓ లోకేష్ రెడ్డికి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులుపాల్గొన్నారు.

## రాస్ వృద్ధాశ్రమంలో అన్నదానం

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న రాస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఆర్. కె. వి. బి. పేట.పంచాయతీ ఇందిరా కాలనీకి చెందిన జ్యోతి ప్రసాద్ ఫిజికల్ డైరెక్టర్ మరియు అతని సతిమని మర్గరేట్ పాలసముద్రం ఏ.పీ.వో వారి పెళ్లి రోజు సందర్భంగా వారి కుమారుడు సాయి చరిత్, కుమార్తె సహస్ర అడ్వకేట్ దినకర్ ,కుటుంబ సమేతంగా రాస్ వృద్ధాశ్రమం నందు అన్నదానం పండ్లు స్వీట్ కేకు పంపిణీ జేశారు. వృద్ధాశ్రమం నందు వృద్ధాశ్రమ అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు బంధువులు వృద్ధులు పాల్గొన్నారు.



# ఆరూరులో అభివృద్ధి చేశాం... విమర్శలు మానండి

**: వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు దేవారెడ్డి సుధాకర్ రెడ్డి**

**తిరుపతిబ్యూరో మేజర్ న్యూస్:** ఆరూరు సెగ్మెంట్‌లో గత ఐదేళ్ల వైఎస్ఆర్సిపి ప్రభుత్వం హయాంలో 30 లక్షల రూపాయలకు పైగా నిధులతో పలు అభివృద్ధి కార్య క్రమాలు చేశామని వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు దేవారెడ్డి సుధాకర్ రెడ్డి తెలిపారు.ఆరూరు అభివృద్ధికి వైయస్సార్సీపి లక్ష రూపాయలు కూడా కేటాయించ లేదన్న తెదేపా స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు ఆరూరు భార్గవి, నాయకుల విమర్శలను ఖండించారు.ప్రజా అవసరాలకు అందుబాటులో సచివాలయం,రైతు సేవా కేంద్రం,విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్ ల నిర్మాణం చేపట్టామన్నారు.ఎమ్మెల్యే సహకారంతో 30 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్ల నిర్మాణం,తాగునీటి అవసరాల కోసం బోరు ఏర్పాటు చేశామన్నారు.2 లక్షల మండల పరిషత్ నిధులను ఆరూరు పంచాయతీ కేటాయించి, తెలుగుదేశం పార్టీ నాయకులే పని చేసుకోవాలని సూచించినా తేదేపా స్థానిక ప్రజా ప్రతినిధులు సహకరించ కపోవడంతో నిధులు వెనక్కి వెళ్ళేయేతప్ప ఆరూరు అభివృద్ధికి మండల పరిషత్ నిధులు కేటాయించలేదన్న విమర్శలు అవాస్తవమన్నారు.విమర్శలు మాని అధికార పార్టీలో ఉన్న సర్పంచ్,ఎంపీటీసీలు ఆరూరును అభివృద్ధిని చేయాలన్నారు.



## శ్రీకాళహస్తిలో ఎంజీఎంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఎంజీఎం స్కూల్ విద్యార్థిని, ద్యార్థులు కృష్ణుడు, గోపికలు వేషంలో వేషధారణలో వచ్చి పాటలు నృత్యాలతో అలరించారు. చిన్నపిల్లలు ఉట్టి కొట్టి వారి యొక్క ఆనందభావాలును వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమం ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ ఆధ్వర్యంలో జరగడం విద్యార్థిని, విద్యార్థులకు మన సంస్కృతి సంప్రదాయాలను ముందు తరాల వారికి విద్యార్థి దశ నుండే తెలియపరచటం మన సంస్కృతి, సాంప్రదాయయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం కాలేజీ ప్రిన్సిపాల్ సుబ్బరత్నం స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.



## డాక్టర్ కోటేశ్వర బాబు సేవలు అభినందనీయం : గాలి మురళి నాయుడు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**
శ్రీకాళహస్తి పట్టణం సంఘ సేవకులు డాక్టర్ కోటేశ్వర బాబు సేవలు అభినందనీయమని తొట్టంబేడు టిడిపి మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు అన్నారు. సమాజ సేవలకు గుర్తింపుగా ఇటీవల ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ తమిళనాడు నుండి గౌరవ డాక్టరేట్ పురస్కారం అందుకున్న సందర్భంగా ఆదివారం యల్లంపాటి కోటేశ్వర బాబును అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటేశ్వర బాబు సమాజ సేవ చేయడంలో ముందుంటారని కరోనా సమయంలో మూగజీవాలకు అందించిన సేవలు మరువలేనివని ఆయన సేవలో చిరస్మరణీయమని కొనియాడారు. సమాజ సేవ చేయడంలో యువత ముందుండాలని విద్యార్థి దశనుండే సేవా దృక్పథం కలిగి ఉండాలని అలాగే పాత్రికేయ రంగంలో కూడా భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన అవార్డులు రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిజెపి తొట్టంబేడు మండల అధ్యక్షులు వేదాం కృష్ణయ్య టిడిపి నాయకులు లక్కమినేని మధుబాబు, మదన్మోహన్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



## బోసిపోయిన బోయకొండ

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానంలో ఆదివారమైతే భక్తులు కిటకిటలాడుతూ ఉండేవాళ్ళు ఐతే శ్రావణమాసం మూడవ ఆదివారం సందర్భంగా అమ్మవారి ఆలయానికి భక్తుల తాకిడి తగ్గింది.భక్తుల సౌకర్యాలను ఆలయ కార్యనిర్వాహణాధికారి ఏకాంబరం స్వయంగా పరివేక్షించారు.ఈ సందర్భంగా మా సూర్య ప్రతినిధి కార్యనిర్వాహణ అధికారితో చలువ పదిళ్ళు,త్రాగునీటి సౌకర్యం పై చర్చించగా త్వరలో భక్తులు ఎండలకు ఇబ్బంది పడకుండా చలువ పందిళ్ళు ఏర్పాటు చేస్తామన్నారు.క్యూలైన్లో త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశామని తెలియపరచారు.అలాగే భక్తులకు ఏవైనా అసౌకర్యాలు కలిగినా,భక్తులతో సిబ్బంది దురుసుగా ప్రవర్తించినా తమదృష్టికి తీసుకొనిరావాలని,అలాగే భక్తులు ఆలయ సిబ్బందికి సహాకరించాలని ఆయన అన్నారు.అలాగే చంటిపిల్లల గల తల్లులు,వికలాంగులకొరకు ప్రత్యేక దర్శన భాగ్యం కల్పిస్తున్నట్లు దీనిని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని,ఆలయ ప్రాగణం పరిశుభ్రంగా ఉంచాలని,భక్తులు అమ్మవారికి సమర్పించే కానుకలనుహుండీలలో వేయాలని,ప్రతి శుక్రవారం రాహుకాల అభిషేకాలు నిర్వహిస్తున్నామని,భక్తులు సద్వినియోగం చేసుకోవాలని,అలాగే అమ్మవారి ఆలయాభివృద్ధికి విరాలాళ్ళు ఇవ్వదలచిన వారు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసును సంప్రదించవచ్చునని ఆయన తెల్పారు.